
1 St
Happy Work Anniversary.
Year

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2  సంచిక : 48  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  మంగళవారం 4 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 02  ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE  Tuesday 4 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-



## ప్రధాని మోదీ సఫారీ..

- చేతిలో కెమెరా.. ముందు సింహం..
- మోదీకి ఎదురొచ్చిన సింహాలు..
- ఈ భూమిపై జీవవైవిధ్యం, వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని
- ఈ భూమి అద్భుతమైన జీవవైవిధ్యాన్ని కాపాడటానికి మన అంకితభావాన్ని ప్రకటిద్దాం'
- గుజరాత్ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

# ఇది మన బెంచ్ మార్క్



**రూ.1000 కోట్ల పెట్టుబడితో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్**

**తిరుపతిలో ఏర్పాటు చేసిన హీరో ఫ్యూచర్ ఎనర్జీస్**

**వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**అమరావతి**

తిరుపతిలోని రాక్‌మ్యాన్ ఇండస్ట్రీస్‌లో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ మొట్టమొదటి గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉండవల్లి నివాసం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ చేపట్టిన ఈ ప్రాజెక్ట్...పారిశ్రామిక అవరసరాల కోసం పీఎన్జీ, ఎల్పీజీతో గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్‌కు సరికొత్త - మిగతా3లో




## ఎమ్మెల్యేలకు సీట్ల కేటాయింపు

- డిప్యూటీ స్పీకర్ ప్రకటన
- ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు సీట్ల కేటాయింపు
- ట్రెజరీ బెంచ్ కు ముందు సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులకు సీట్లు
- ఆ తర్వాత చీఫ్ విప్, విప్ లకు సీట్లు
- ప్రతిపక్ష బెంచ్ లో ముందు వరుసలో జగన్ సీటు

## అయోధ్య రామమందిరంపై ఉగ్రదాడికి ఐఎస్ఐ కుట్ర



- దాడి చేసేందుకు ప్రయత్నించిన పాకిస్థాన్ ఐఎస్ఐ ఉగ్రదాడిని భగ్నం చేసిన భారత్
- గుజరాత్, హర్యానా యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ జాయింట్ ఆపరేషన్
- పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐతో సంబంధాలున్న ఉగ్రవాది అబ్దుల్ రెహ్మాన్ హర్యానా రాష్ట్రం ఫరీదాబాద్‌లో పట్టుబడ్డాడు.



## ముంచుకొస్తున్న ఎండలు

- మార్చి నుంచే ఎండలు దంచి కొట్టనున్నాయి
- ఏప్రిల్, మే నెలల్లో ఎండలు ఎలా ఉంటాయోనని చాలా మంది ఇప్పటి నుంచే బెంబేలెత్తిపోతున్నారు.
- ఈ ఏడాది గతంలో ఎన్నడూ లేని విధంగా హీట్ వేవ్స్ వస్తాయని వాతావరణశాఖ అంచనా

## జగనన్న ఇళ్లలో అవకతవకలు తేలుస్తాం

- వైసీపీ నేతల జేబుల్లోకి వేల కోట్లు
- ఇళ్ల స్థలాల కోసం ఇప్పటికీ 70 వేల దరఖాస్తులు
- శాసనమండలిలో రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్



**అమరావతి**

పేదలందరికీ ఇళ్ల పథకం కింద రాష్ట్రంలో అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలను ఇవ్వాలని నిర్ణయించినట్లు రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రతి పేద వాడికి తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, ఉండడానికి ఇళ్లు ఉండాలనేది టీడీపీ విధానమని, అందులో భాగంగానే కూటమి ప్రభుత్వం పేదలకు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించిన ట్లు చెప్పారు. గత నెలలో ఇందుకు సంబంధించి జీవో ఇవ్వగా ఇప్పటి వరకు - మిగతా3లో

# బాబుతో పవన్ భేటీ

## ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ ఎన్నికపై చర్చ..

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్, వివిధ శాఖలకు కేటాయింపులపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్చించారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను బ్యాలెన్స్ చేస్తూ కేటాయింపులు ఉన్నాయని పవన్ అభిప్రాయ పడినట్లు తెలుస్తోంది. మే నుంచి ప్రారంభించే తల్లికి వందనం, అన్నదాత పథకాలపై భేటీలో చర్చించారు. అలాగే, ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల ఎన్నికపైన ఇద్దరి నేతల మధ్య చర్చ వచ్చినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపైనా సమావేశంలో చర్చించారని సమాచారం. అసెంబ్లీలోని చంద్రబాబు చాంబర్‌లో దాదాపు గంటపాటు ఇరువురి నేతల భేటీ జరిగింది. కాగా, రాష్ట్రంలో ఐదు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలకు నేడు నోటిఫికేషన్ విడుదల అయింది. ఈ నెల 10వ తేదీ వరకు నామినేషన్ దాఖలు చేసుకునే అవకాశం ఉంది. 11న నామినేషన్ల పరిశీలనకు, 13న నామినేషన్ల ఉపసంహరణకు అధికారులు గడువు ఇచ్చారు. ఈ నెల 20న పోలింగ్ జరగనుండగా అదే రోజు సాయంత్రం కౌంటింగ్ జరుగుతుంది. జంగాకృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, బీటీ నాయుడు, అశోక్ బాబు, యనమల రామకృష్ణుడుల పదవీకాలం ఈనెల 29తో ముగియనుంది. దీంతో ఐదు ఎమ్మెల్యే కోట ఎమ్మెల్సీ స్థానాలకు సాధారణ పరిపాలనా శాఖ సీఈవో వివేక్ యాదవ్ నోటిఫికేషన్ విడుదల చేశారు.





## శాసన మండలిలో అధికారపక్షం కుప్పిగంతులు

- రాజధానిపై బొత్స సంచలన వ్యాఖ్యలు
- అమరావతి నిర్మాణానికి లక్షల కోట్లు ఖర్చు అవుతుందన్న బొత్స
- అంత ఖర్చు చేసే స్తోమత తమ ప్రభుత్వానికి లేదని వ్యాఖ్య
- పార్టీలో చర్చించి రాజధానిపై నిర్ణయం తీసుకుంటామన్న బొత్స

**విజయవాడ**

ఏపీ రాజధాని అమరావతి గురించి వైసీపీ నేత బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమరావతి నిర్మాణానికి లక్షల కోట్లు ఖర్చు అవుతుందని అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు లక్షల కోట్లు ఖర్చు చేసే స్తోమత తమకు లేదని... అందుకే మూడు రాజధానుల వైపు మొగ్గు చూపామని తెలిపారు. - మిగతా3లో

# ఇది మన బెంచ్ మార్క్...

-మొదటిపేజీ తరువాయి

విధానాన్ని అనుసరిస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సాంకేతికత కార్బన్ ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తుందని, భారతదేశ శక్తి పరివర్తనకు కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుందని వివరించారు. తిరుపతిలో ప్రవేశపెట్టబడిన స్కేలబుల్ మోడల్‌ను ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇంకా దేశవ్యాప్తంగా ఇతర పరిశ్రమల్లోనూ అనుకరించవచ్చని చెప్పారు. స్వర్ణాంధ్ర విజన్-2047 సాధనలో పేర్కొన్నట్టుగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో ఏపీని ప్రపంచ కేంద్రంగా మార్చాలనే లక్ష్యానికి ఇది తొలిఅడుగు అవుతుందన్నారు. రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 కింద 160 గెగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని, క్లీన్ ఎనర్జీలో రూ.10 ట్రిలియన్ పెట్టుబడిని సాధిస్తామనే విశ్వాసం ఉందన్నారు. శిలాజ ఇంధనాలపై ఆంధ్రప్రదేశ్ ఆధారపడటం తగ్గించడానికి, 2070 నాటికి భారతదేశం యొక్క నెట్-జీరో లక్ష్యానికి మద్దతు ఇవ్వడానికి, ముడి చమురు దిగుమతులను తగ్గించడానికి, ఇంధన భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు. 'గ్రీన్ ఎనర్జీ ప్లాంట్‌తో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ జైత్రయాత్ర మొదలు కావాలని కోరుకుంటు న్నాను. రాష్ట్రంలో వాణిజ్యానికి ఉన్న అనుకూల విధానాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి హీరో ఫ్యూచర్ ఎనర్జీస్‌కు సహకారం అందిస్తాయి.' అని ముఖ్యమంత్రి చెప్పారు. విస్తారమైన తీరప్రాంతం, లోతైన సముద్ర ఓడరేవులు, బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌తో ఆంధ్రప్రదేశ్... దేశీయ, ప్రపంచ మార్కెట్ అవసరాలను తీర్చడానికి, గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతులకు కేంద్రంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ అనువైందని ముఖ్యమంత్రి అన్నారు. రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో రెండు వేల మందికి ఉపాధి కల్పించేలా ప్లాంట్ నెలకొల్పడంతో తిరుపతి, చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని చెప్పారు. రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ద్వారా రెండు వేల మందికి ఉపాధి కలుగుతుంది. ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తుంది. దీనిని ఏడాదికి 54 టన్నులకు



పెంచుకునే అవకాశం ఉంది. ఏడాదికి 206 టన్నుల కార్బన్ డైఆక్సైడ్ ఉద్గారాల తగ్గింపుతో పాటు, వాతావరణం లోకి ఏడాదికి 190 నుంచి 195 టన్నుల ఆక్సిజన్ విడుదల అవుతుంది. మొత్తంమ్మీద 8 శాతం నుంచి 10 శాతం ఉద్గార తగ్గింపు సాధ్యమవుతుంది. 2012లో స్థాపించిన హీరో గ్రూపు పునరుత్పాదక ఇంధన విభాగం హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ పవన, సౌర, హైబ్రిడ్ ఇంధన వనరుల ఉత్పత్తిపై దృష్టి పెట్టి పర్యావరణ పరిరక్షణకు ప్రయత్నిస్తోంది. భారతదేశం, యుకె, ఉక్రెయిన్, వియత్నాం, బంగ్లాదేశ్‌లో 1.9 సామర్థ్యంతో ప్రాజెక్టులను నిర్వహిస్తూ రూ.1,460 కోట్ల వార్షిక ఆదాయం సాధిస్తూ ఈ రంగంలో అవకాశాలను అందిపుచ్చుకుంటోంది. ప్రపంచ క్లీన్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా, 2030 నాటికి సామర్థ్యాన్ని 30కి పెంచడానికి 20 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు సంసిద్ధంగా ఉంది.

**ఎన్నో వనరులు...వినియోగించుకోండి**

విస్తారమైన తీరప్రాంతం, లోతైన సముద్ర ఓడరేవులు, బలమైన లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌తో ఆంధ్రప్రదేశ్... దేశీయ, ప్రపంచ మార్కెట్ అవసరాలను తీర్చడానికి, గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతులకు కేంద్రంగా మారడానికి ఆంధ్రప్రదేశ్ అనువైందని ముఖ్యమంత్రి అన్నారు. రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో రెండు వేల మందికి ఉపాధి కల్పించేలా ప్లాంట్ నెలకొల్పడంతో తిరుపతి, చుట్టుపక్కల ప్రాంతాల వారికి ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని చెప్పారు.

**ప్రాజెక్టుతో ఎన్నో లాభాలు**

రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ద్వారా రెండు వేల మందికి ఉపాధి కలుగుతుంది. ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తుంది. దీనిని ఏడాదికి 54 టన్నులకు పెంచుకునే అవకాశం ఉంది. ఏడాదికి 206 టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాల తగ్గింపుతో పాటు, వాతావరణంలోకి ఏడాదికి 190 నుంచి 195 టన్నుల ఆక్సిజన్ విడుదల అవుతుంది. మొత్తమ్మీద 8 శాతం నుంచి 10 శాతం ఉద్గారాల తగ్గింపు సాధ్యమవుతుంది.

# దాడి... రాజకీయాలకు సెలవు...

**విశాఖపట్టణం :** రాజకీయాలు.. ఎప్పుడు, ఎలా మారతాయో.. ఏ నాయకుడు.. ఏ క్షణంలో.. కనుమరుగైపోతాడో చెప్పలేని పరిస్థితి. మొన్నటి వరకు రాజకీయాలను ఏలిన వాళ్లు.. ప్రస్తుతానికి కనుచూపుమేరలో కూడా కనిపించడం లేదు. తెలుగుదేశంలో సీనియర్ నేతగా చక్రం తిప్పిన దాడి వీరభద్రరావు.. ప్రస్తుతం ఇంటికే పరిమితం అయ్యారట. అనకాపల్లిలో మాస్టారుగా పేరు తెచ్చుకున్న దాడి.. మౌనానికి.. స్వయం కృతాపరాధం కారణమని కొందరంటుంటే.. కనీసం కుమారుడికి కూడా దారి చూపించలేక పోయారని మరికొందరు చెప్పుకుంటున్నారు. దాడి వీరభద్రరావు.. ఉమ్మడి విశాఖ జిల్లాలో పేరు తెచ్చుకున్న నేత. అనకాపల్లి అనగానే టక్కున వీరభద్రరావు పేరు గుర్తొచ్చేంది. రెండు దశాబ్దాలకు పైగా ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఆరేళ్లు ఎమ్మెల్సీగా, మండలి ప్రతిపక్ష నేతగా పనిచేసిన దాడి.. రాజకీయాలకు దూరమైపోయారు. ఎంతో మందికి పాఠాలు చెప్పి జీవితాన్ని ఇచ్చిన ఆయన.. రాజకీయాల్లో వేసిన తప్పటడుగులు వల్లే.. ఈ పరిస్థితి వచ్చిందని రాజకీయ పండితులు చెబుతున్నారు. అనకాపల్లిలో మాస్టారు అంటే తెలియని వాళ్లు ఉండరు. ఔఖీ.. తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాత 1985లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై.. అందరితోనూ గౌరవంగా మాస్టారని పిలిపించుకున్నారు దాడి వీరభద్రరావు. 1985 నుంచి వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి.. మంత్రి అయ్యారు. 2004 వరకూ ఓ వెలుగు వెలిగారు. ఎమ్మెల్యే, మంత్రిగా కీలక పదవులు నిర్వహించారు. 2006 నుంచి 2012 వరకూ శాసనమండలిలో ఎమ్మెల్సీగా.. క్యాబినెట్ ర్యాంకు కలిగిన ప్రతిపక్ష నేతగా వీరభద్రరావు పనిచేశారు. అక్కడ వరకూ దాడి రాజకీయ ప్రయాణం సజావుగానే కొనసాగినా.. ఎక్కడో చోట తప్పటడుగు తప్పదన్నట్లుగా ఆయన పొలిటికల్ కెరీర్ ప్రశ్నార్థకంగా మారింది. మొదటిసారి ఎమ్మెల్సీగా ఎన్నికై.. పదవీకాలం పూర్తైన తర్వాత.. రెండోసారి ఎమ్మెల్సీగా చేయలేదనే కోపంతో.. రాజకీయ జీవితాన్ని ఇచ్చిన తెలుగుదేశం పార్టీతో విభేదించి.. బయటకు వచ్చేశారు. ఆనాడు జైలులో ఉన్న జగన్‌ను నేరుగా కలసి.. వైసీపీ కండువా కప్పుకున్నారు. అదే.. దాడి జీవితాన్ని పూర్తిగా మార్చిందనే వాదనలు ఉన్నాయి. టీడీపీ నుంచి వైసీపీ గూటికి వచ్చిన దాడి వీరభద్రరావు.. 2014 ఎన్నికల్లో తన కుమారుడు దాడి రత్నాకర్‌కు.. విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుంచి సీటు తెచ్చుకుని ఎన్నికల్లో పోటీ చేయించారు. నిజానికి పొలిటికల్ కెరీర్ అంతా అనకాపల్లిలోనే జరగటంతో.. ఆ కుటుంబాన్ని విశాఖ పశ్చిమ ప్రజలు ఆహ్వానించలేకపోయారు. కొత్త



నియోజకవర్గం కావటం, స్థానిక నేతలతో ఎలాంటి పరిచయాలు లేకపోవటంతో దాడి రత్నాకర్‌కు ఓటమి తప్పలేదు. ఊహించని విధంగా ఓటమి ఎదురుకావటంతో ఆయన కాస్త డిప్రెషన్‌కు లోనయ్యారట. పరిపక్వత చెందిన నేతగా.. హుందాగా వ్యవహరించే దాడి వీరభద్రరావు పూర్తిస్థాయిలో వైసీపీలోనే కంటిన్యూ అయ్యింటే.. బాగుండేదని ఆయనకు కాకపోయినా.. ఆయన వారసులకు లైన్ క్లియర్ అయ్యేదనే వాదన ఉంది. 2014 ఎన్నికల్లో వైసీపీ ఓటమి చెందటం.. పోటీ చేసిన చోట కొడుకు రత్నాకర్ ఓటమి చెందడంతో నిలకడలేని రాజకీయ నేతగా. ఆయన ఫ్యాన్ పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. 2019 ఎన్నికల నాటి వరకూ.. ఏ పార్టీలోనూ జాయిన్ కాకుండా.. సైలెంట్‌గా ఉన్న దాడి వీరభద్రరావు.. వైసీపీ వేవ్ చూసి.. ఆ పార్టీ కచ్చితంగా అధికారం చేపడుతుందనే ఆలోచనతో మళ్లీ వైసీపీలోనే జాయిన్ అయ్యారట. 2019 ఎన్నికల్లో వీరభద్రరావు కుటుంబానికి.. వైసీపీ అధిష్ఠానం సీటు ఇవ్వలేదు. అంతేకాకుండా.. ఫ్యాన్ పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్లూ దాడి కుటుంబానికి ఎలాంటి నామినేటెడ్ పదవులు కూడా కేటాయించలేదు. దీంతో.. జగన్‌పై తీవ్రఆగ్రహం, అసంతృప్తి వ్యక్తం చేసిన దాడి వీరభద్రరావు వైసీపీకి రాజీనామా చేసి.. 2024 ఎన్నికలకు ముందు మళ్లీ టీడీపీ గూటికి చేరారుమరోసారి తెలుగుదేశం గూటికి చేరిన దాడి వీరభద్రరావు.. తన కుమారుడు రత్నాకర్‌కు అనకాపల్లి సీటు ఇవ్వాలని పట్టుబట్టారట. అయితే ఏపీలో రాజకీయపార్టీలు కూటమిగా ఏర్పడటం.. వారికి కొన్ని సీట్లు కేటాయింటం వల్ల దాడి వీరభద్రరావు ఆశించిన విధంగా రత్నాకర్‌కు సీటు దక్కలేదు. అయినా.. పరిస్థితులను అర్థం చేసుకున్న దాడి వీరభద్రరావు..2004 నుంచి తనకు రాజకీయ ప్రత్యర్థిగా ఉన్న కొణతాల రామకృష్ణకు ఎన్నికలలో సపోర్ట్ చేసి.. అనంతరం సైలెంట్ అయిపోయారట. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఎన్నో నామినేటెడ్ పదవులను మూడు పార్టీల్లోని నాయకులకు ఇస్తూ వచ్చినా.. ఆ జాబితాలో దాడి వీరభద్రరావు కానీ.. ఆయన కుమారుడు రత్నాకర్ పేరు గానీ లేదు. దీంతో ఆయన మరోసారి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారనే టాక్ నడుస్తోంది. ఎమ్మెల్సీగా పదవీకాలం ముగిసిన తర్వాత వైసీపీలో జాయిన్ కావటం..రాజకీయంగా నిలకడ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. అందుకే దాడి వీరభద్రరావు, రత్నాకర్‌కు ఎలాంటి పదవులూ దక్కటం లేదనే చర్చ సాగుతోంది. మరోవైపు.. దాడి వీరభద్రరావు టీడీపీకి రాజీనామా చేసిన తర్వాత కొడుకు రత్నాకర్‌కు వైసీపీ నుంచి విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో సీటు కేటాయించారు. అప్పటివరకూ దాడి వీరభద్రరావుకు కంచుకోటగా ఉన్న అనకాపల్లి స్థానంలో టీడీపీ నుంచి పీలా గోవింద్‌కు అవకాశం లభించింది. 2019 ఎన్నికల్లో మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్, 2024 ఎన్నికల్లో కొణతాల రామకృష్ణ వరుసగా గెలుస్తూ వచ్చారు. 2024 ఎన్నికల్లో అనకాపల్లి సీటును కూటమి కోసం వదులుకున్న పీలా గోవింద్‌కు.. కీలకమైన నామినేటెడ్ పదవి ఇవ్వడమే కాకుండా.. 2029 ఎన్నికల్లో అనకాపల్లి నుంచి పార్టీ టికెట్ ఇస్తామని హామీ కూడా దక్కినట్లు టాక్ నడుస్తోంది. దీంతో ఆ నియోజకవర్గంలో వీరభద్రరావుకు చెక్ పడిందనే చర్చ సాగుతోంది. గవర సామాజిక వర్గానికి చెందిన దాడి వీరభద్రరావు? తనకు రాజకీయ జీవితాన్ని ఇచ్చిన టీడీపీని వీడి.. వైసీపీలోకి.. మళ్లీ ఆ పార్టీ నుంచి ఫ్యాన్ పార్టీకి మారటం వల్లే రాజకీయంగా నష్టం జరిగిందనే టాక్ నడుస్తోంది. ఇందువల్లే ఆయనకు నామినేటెడ్ పోస్టు కూడా రాలేదనే పొలిటికల్ వర్గాల్లో టాక్ ఉంది. అదే సామాజికవర్గానికి చెందిన పీలా గోవింద్‌కు.. నామినేటెడ్ పదవితో పాటు 2029 ఎన్నికల్లో సీటు కూడా ఇస్తామని హామీ ఇచ్చారంటే.. దాడి రాజకీయజీవితానికి ఇక స్వస్తేననే వార్తలు గుప్పుమంటున్నాయిఒకప్పుడు సొంత క్యాడర్‌లో అనకాపల్లి రాజకీయాలను చక్రం తిప్పిన.. దాడి వీరభద్రరావు.. సొంత అనుచరగణాన్ని కూడా కోల్పోవలసి వచ్చిందని వార్తలు వినిస్తున్నాయి. దీంతో ఏం చేయాలో తెలియని స్థితిలో ఉన్న దాడి కుటుంబంలో.. ఆయన కుమారుడు రత్నాకర్.. అనకాపల్లి పార్లమెంటు సభ్యుడిగా గెలిచిన సీఎం రమేష్ వెంట తిరుగుతున్నారనే చర్చ సాగుతోంది. ఏది ఏమైనా.. రెండు పడవలపై కాలు పెట్టిన మాస్టారు ఫ్యామిలీ పొలిటికల్ కెరీర్‌కు ఎండ్ కార్డు పడినట్టేననే టాక్ బలంగా వినిపిస్తోంది.

## మార్చిలోనే మండుతున్న ఎండలు

**విజయవాడ :** మార్చి నెలలో ఉష్ణోగ్రతలు మామూలుగానే ఉంటాయి. అటు చలికాలానికి, ఇటు ఎండాకాలానికి మధ్యలో ఉండే నెల కావడంతో పెద్దగా ఉష్ణోగ్రతల నమోదు ఉండదు. కానీ ఈసారి ఫిబ్రవరి నెలలోనే సూర్యుడు సుర్రుమనిపించాడు. ఇప్పుడు మార్చి నెల ప్రారంభమైంది. రోజులు గడిచేకొద్దీ ఉష్ణోగ్రతల పెరుగుదల రికార్డు స్థాయిలో ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ శనివారం కీలక విషయాలు వెల్లడించింది. మార్చి నుంచే సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని స్పష్టం చేసింది. ఏప్రిల్, మే నెలల్లో మరింత ప్రభావం ఉంటుందని, తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని చావు కబురు హాట్‌గా చెప్పింది. ఈ ఏడాది ఫిబ్రవరి నెల మొదటి నుంచే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మధ్యాహ్నం పూట ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జనం భయపడ్డారు. ఉదయం నుంచి సాయంత్రం దాకా భానుడు ప్రతాపం చూపించాడు. దీంతో గత రికార్డులన్నీ చెరిగిపోయాయి. 124 ఏళ్లలోనే అత్యధిక వేడి నెలగా ఫిబ్రవరి నిలిచింది. గత నెలలో సగటున 22 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 1901 తర్వాత ఈ స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవ్వడం ఇదే తొలిసారి. ఫిబ్రవరిలోనే అల్లాడిపోయిన జనానికి ఈ మార్చి నెల మొదటి నుంచే మరింత చెమట పట్టనుంది. అక్కడా ఇక్కడా అనే తేడా లేకుండా సుర్రుమనిపించేందుకు సూర్యుడు ప్రిపేర్ అయ్యాడు. ఇకపై 36 నుంచి 38 డిగ్రీల మధ్యే ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ మేరకు ఎల్లో అలర్ట్ కూడా జారీ అయింది. రాత్రి పూట కూడా క్రమేపీ ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. వడగాల్పుల తీవ్రత కూడా అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు అంటున్నారు. రాయలసీమ ప్రాంతంలో ఇవాళ, రేపు పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు పెరిగే ఛాన్స్ ఉందంటున్నారు అధికారులు. దక్షిణ కోస్తాలోనూ సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఉత్తర కోస్తాలోనూ ఇదే తీరు ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌తోపాటు గోవా, కొంకణ్, మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, బెంగాల్, మధ్యప్రదేశ్, తెలంగాణలో ఉష్ణోగ్రతల తీవ్రత పెరగనుంది. వేడి గాలులు కూడా వీచే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరికలు చేసింది. ఫిబ్రవరిలో వర్షపాతం సాధారణం కంటే 50 శాతం తగ్గింది. దీంతో భూమిలో, గాలిలో తేమ శాతం తగ్గింది. వేడి పెరగడానికి ఇదో కారణమని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇప్పుడే ఎండలు ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలలు తలచుకుని జనం భయపడిపోతున్నారు.

## శాసన మండలిలో అధికారపక్షం కుప్పిగంతులు

-మొదటిపేజీ తరువాయి



అందుకే అమరావతిని శ్మశానం అన్నామని... ఆ వ్యాఖ్యల్లో ఎలాంటి వివాదం లేదని చెప్పారు. పార్టీలో చర్చించి రాజధానిపై తమ నిర్ణయం ఏమిటో చెబుతామని అన్నారు. బొత్స చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. దేశ చరిత్రలో సీఎం హోదాలో చంద్రబాబు మాట్లాడినట్లు ఎవరూ మాట్లాడలేదని సీఎం చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు. సోమవారం శాసన మండలి మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. 'దేశ చరిత్రలో సీఎం హోదాలో చంద్రబాబు మాట్లాడినట్లు ఎవరూ మాట్లాడలేదు. రుషికొండ భవనాల నిర్మాణంలో అవినీతి జరిగితే కాంట్రాక్టర్లకు బిల్లులు ఎందుకు చెల్లించారు? అని ప్రశ్నించారు. రుషికొండ నిర్మాణలపై విచారణకు సిద్ధం ఉన్నామని బొత్స స్పష్టం చేశారు. శాసన మండలిలో అధికారపక్షం కుప్పిగంతులేసింది. సచివాలయ భవనాలపై మంత్రి అచ్చెన్నాయుడికి క్లారిటీ లేదు. తాత్కాలిక భవనాలు అని ఎప్పుడూ చెప్పలేదని అచ్చెన్నాయుడు చెబుతున్నారు. అలాంటప్పుడు కొత్తగా నిర్మాణాలకు టెండర్లు పిలవడమెందుకు. వైఎస్సార్‌సీపీ వాళ్లకు పనిచేయొద్దని ముఖ్యమంత్రి ఎలా చెబుతారంటే సమాధానం లేదు. చంద్రబాబు మాదిరి ఇంత వరకూ ఏ ముఖ్యమంత్రి మాట్లాడలేదు. లబ్ధిదారుల్లో పార్టీలు చూడటమేంటి. రుషికొండ భవనాల్లో అక్రమాలు జరిగితే ఎందుకు బిల్లులు చెల్లించారు. నిజంగా అవినీతి జరిగితే ఎంక్వైరీ వేయండి. రాజధాని కోసం సుమారు మూడు నాలుగు లక్షల కోట్లు ఖర్చు అవుతుంది. గతంలో టీడీపీ ప్రభుత్వం రాజధానికి రూ.6 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. బడ్జెట్ పై చర్చను డైవర్ట్ చేయడానికి టీడీపీ సభ్యులు ప్రయత్నం చేశారు. ప్రపంచ బ్యాంకుకు లేఖలు రాయాల్సిన అవసరం మాకేంటి. అధికారంలో ఉన్నది వాళ్లా..మేమా. ఆడలేక మద్దెల ఓడ అన్నట్లుంది కూటమి నేతల తీరు'అని మండిపడ్డారు.

## జగనన్న ఇళ్లలో అవకతవకలు తేలుస్తాం

-మొదటిపేజీ తరువాయి




70,238 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దరఖాస్తుదారులెందరో లెక్క తేలిన తర్వాత ప్రభుత్వ భూములు ఉన్న చోట కేటాయింపులు చేస్తామని, ప్రభుత్వ భూములు లేకుంటే ప్రయివేట్ భూములనయినా సేకరించి ఇళ్ల పట్టాలు ఇస్తామ ని చెప్పారు. సోమవారం రాష్ట్ర శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు రాజశేఖర్, హనుమంతురావు తదితరులు అడిగిన ప్రశ్నకు మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధానమిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం 30 లక్షల పైగా ఇళ్ల పట్టాలు ఇచ్చిందని చెప్పగా దాన్ని మంత్రి అనగాని ఖండించారు. 22 లక్షల పట్టాలు మాత్రమే ఇవ్వగా అందులో ఏడు లక్షల మంది ఆ పట్టాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ముందుకు రాలేదని, వీరంతా ఎవరని ప్రశ్నించారు. వీరు నిజంగా అర్హులైతే రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ఎందుకు ముందుకు రాలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వం సెంటు స్థలం మాత్రమే ఇవ్వగా మా ప్రభుత్వం రెండు, మూడు సెంట్ల స్థలం ఇస్తోందన్నారు. అంతేకాక ఇంటి నిర్మాణానికి 4 లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందిస్తోందని, గత ప్రభుత్వం కేవలం రెండున్నర లక్షల రూపాయలను మాత్రమే, అది కూడా కేంద్ర ప్రభుత్వం నిధులనే ఇచ్చారని చెప్పారు. జగనన్న ఇళ్ల పథకం పెద్ద కుంభకోణంలా మారిందన్నారు. లబ్ధిదారుల ఎంపికలో పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడ్డారన్నారు. ధనవంతులు, ఉద్యోగులు, పార్టీ కార్యకర్తలు, అనుయాయులకు ఇళ్ల పట్టాలు పంచి పెట్టారన్నారు. ఇళ్ల పట్టాల కోసం భూముల కొనుగోలు లోనూ పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడ్డారన్నారు. నివాసయోగ్యం కాని భూములను, శశ్మానాలు, డంపింగ్ యార్డులు పక్కనున్న భూములను, వర్షం వస్తే మునిగిపోయే భూములను రెండింతలు, మూడింతలు అధిక ధరలకు ప్రభుత్వంతో కొనిపించారన్నారు. మొత్తం 10,500 కోట్ల రూపాయలతో 26 వేల ఎకరాల ప్రయివేట్ భూములను కొనుగోలు చేశారన్నారు. ఇందులో నుండి వేల కోట్ల రూపాయలు వైసీపీ నేతలు, కార్యకర్తల జేబుల్లోకి వెళ్లాయని ఆరోపించారు. అయితే జగనన్న ఇళ్ల పథకంలో జరిగిన అవకతవకలన్నింటీని నిగ్గు తేలుస్తామని అన్నారు. కానీ చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మాత్రం పేదలకు మేలు చేయాలనే లక్ష్యంతోనే అందరికీ ఇళ్ల పథకాన్ని చేపట్టిందని తెలిపారు. అర్హులైన ప్రతి పేద వాడికి ఇంటి పట్టా ఇచ్చి ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యేలకు సీట్ల కేటాయింపు




**అమరావతి :** ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యేలకు సీట్లను కేటాయించారు. సీట్ల కేటాయింపుకు సంబంధించి డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు శాసనసభలో ప్రకటన చేశారు. ట్రెజరీ బెంచ్ కు ముందు సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులకు సీట్లు కేటాయించారు. వీరి తర్వాత చీఫ్ విప్, విప్ లకు... ఆ తర్వాత సీనియారిటీ ప్రకారం ఎమ్మెల్యేలకు సీట్లు కేటాయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు 1వ నెంబర్ సీట్ ను, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు 39వ నెంబర్ సీటును కేటాయించినట్టు డిప్యూటీ స్పీకర్ తెలిపారు. వైసీపీ శాసనసభాపక్ష నేత జగన్ కు ప్రతిపక్ష బెంచ్ లో ముందు వరుస సీట్ ను కేటాయించారు. ఏపీ శాసనసభలో ఎమ్మెల్యేలకు సీట్లను కేటాయించారు. ఈ మేరకు సోమవారం సభలో సీట్ల కేటాయింపుపై డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు ప్రకటన చేశారు. ట్రెజరీ బెంచ్‌గా ముందు వరుసలో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, మంత్రులకు సీట్లు కేటాయించారు. అనంతరం చీఫ్ విప్, విప్ లకు సీట్లను కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఆపై సీనియారిటీ ప్రాతిపదికన ఎమ్మెల్యేలకు సీట్లను కేటాయించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు 1 నెంబరు సీట్ కేటాయించగా.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు 39 నెంబరు సీట్‌ను నిర్ణయించారు. ఇక మాజీ ముఖ్యమంత్రిగా, వైసీపీ శాసనసభా పక్షనేతగా ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రతిపక్ష బెంచ్‌లో ముందు వరుస సీట్ కేటాయించారు. కాగా.. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఘోర ఓటమిని చవిచూసింది. కేవలం 11 సీట్లకు మాత్రమే ఫ్యాన్ పార్టీ పరిమితమైంది. అయితే పదకొండు సీట్లు వచ్చినప్పటికీ తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ ఆ పార్టీ పోరాడుతూనే ఉంది. ప్రతిపక్ష హోదా ఇస్తానే అసెంబ్లీకి వస్తామని లేదంటే రామని వైసీపీ నేతలు చెబుతున్నారు. అలాగే జగన్ కూడా ప్రతిపక్ష హోదా ఇచ్చేదాకా అసెంబ్లీ మొహం చూసేది లేదని అన్నారు. కానీ.. యూటర్న్ తీసుకున్న ఇప్పుడు జరుగుతున్న సమావేశాలకు కేవలం అటెండెన్స్ కోసమే సమావేశాలకు వచ్చారు. అది కూడా తొలిరోజు గవర్నర్ ప్రసంగం రోజున మాత్రమే జగన్ అసెంబ్లీకి వచ్చి కేవలం కొద్ది నిమిషాలు మాత్రమే ఉన్నారు. ప్రతిపక్ష ఇవ్వనందున బాయ్‌కాట్ చేస్తున్నామంటూ సభ నుంచి వెళ్లిపోయారు జగన్. ఈ క్రమంలో శాసనసభలో సీట్ల విషయంలో డిప్యూటీ స్పీకర్ రఘురామ తీసుకున్న నిర్ణయం జగన్‌కు గుడ్‌న్యూస్ అనే చెప్పుకోవచ్చు. జగన్‌కు ప్రతిపక్ష హోదా ఇవ్వనప్పటికీ ఆయన కూర్చునే సీటు మాత్రం ప్రతిపక్ష బెంచ్ ముందు వరుసలోనే కేటాయించారు. దీంతో ఇకపై సమావేశాలు ఎప్పుడు జరిగినా ఎవరికి కేటాయించిన సీట్లలోనే వారు కూర్చోవాల్సి ఉంటుంది.



# తన ప్రమేయం లేకుండా షాపు తెరవడం భావ్యం కాదు

### రామకోటయ్యపై చర్యలు తీసుకోవాలని ఎస్ఐకి వేడుకోలు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మార్చి 3)

యర్రగొండపాలెం పట్టణంలోని పోట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఉన్న తన భర్త అచ్యుత ఆదినారాయణకు, అతని అన్న రామకోటయ్యకు ఇద్దరి హక్కుతో ఉన్న షాపును తన భర్త చనిపోవడంతో తన ప్రమేయం లేకుండానే (తరువాయి 4లో...)

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు · తెలుగు దినపత్రిక
ప్రకాశం

# కందుల సహకారంతోనే శివాలయం అభివృద్ధికి అడుగులు

### తొలి సారిగా తెప్పోత్సవం నిర్వహించేందుకు ఎమ్మెల్యే సహకారం మరువలేనిది
### శివరాత్రి నాడు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు
### 3.30 గంటలకే ముగిసిన రథోత్సవం
### సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు
### కందుల కుటుంబానికి రుణపడి ఉంటా
### షణ్ముఖ వెలుగు ప్రతినిధితో శివాలయం ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకట రామయ్య







(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 3)

పొదిలి పట్టణంలో దక్షిణ కాశీగా పేరొందిన శ్రీ నిర్మమహేశ్వరస్వామి వారి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ క్రమంలోనే ఆలయ అభివృద్ధికి వేగంగా అడుగులు వేసేందుకు ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన ఒగ్గు వెంకటరామయ్యను ప్రతిపాదిత ఛైర్మన్‌గా నియమించారు. సహజంగా ఏదైనా ఛైర్మన్ పదవికి ఎంపిక చేసేటపుడు పలువురు పోటీ పడడం సహజం. అయితే శివాలయం ఛైర్మన్ పదవికి మాత్రం కందుల మాటే వేదంగా ఆయన ప్రతిపాదిత వ్యక్తికే ఛైర్మన్ పీఠం దక్కింది. ఒగ్గు వెంకటరామయ్య సైతం వారి సామాజిక వర్గంతో పాటు ఇతర అన్ని సామాజికవర్గాల నాయకులతో తలలో నాలుకలా ఉంటారు. అందరినీ కలుపుకునిపోయే స్వభావం ఆయనది. ఈ క్రమంలోనే శివాలయం అభివృద్ధి చెందాలంటే ఒగ్గు వెంకట రామయ్య సరైన వ్యక్తిగా భావించి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆయనకు ఛైర్మన్ పదవిని కట్టబెట్టారు. ఒగ్గు వెంకటరామయ్య సైతం కందుల సహకారంతోనే తాను శివాలయం అభివృద్ధికి కృషి చేస్తానంటున్నారు. ఆయన తన పై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా స్వలాభాపేక్షకు పోకుండా ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానని, ఒక దేవాలయానికి ఛైర్మన్ పదవి దక్కడం తన పూర్వ జన్మశుక్రుతంగా భావిస్తున్నట్లు ప్రతిపాదిత శివాలయం ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య షణ్ముఖ వెలుగు ప్రతినిధితో ముచ్చటించారు.

**శివాలయం అభివృద్ధి పై గంపెడాశలు**

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తన 25 ఏళ్ళ రాజకీయ చరిత్రలో మార్కాపురంలోని చెన్నకేశవస్వామి దేవాలయ తర్వాత అత్యంత ప్రీతిప్రధాయకంగా వేడుకునే దేవాలయం పొదిలిలోని శ్రీ నిర్మమహేశ్వరస్వామి వారి ఆలయం కావడం విశేషం. ఈ నేపథ్యంలోనే శివాలయాన్ని అవకాశం ఉన్న ప్రతీ సారి దర్శించుకుంటూ ఉంటారు. ఎంతో ప్రాశస్త్యం కల్గిన శివాలయాన్ని అభివృద్ధి పరచాలని తన అనూయయులతో చెబుతుంటారు. ఎట్టకేలకు ఒగ్గు వెంకటరామయ్యను ఛైర్మన్ గా నియమించడం, ఆయన ద్వారా శివాలయం అభివృద్ధికి బాటలు వేసేందుకు కందుల కృషి చేయడం హర్షణీయమని పొదిలి వాసులు చెబుతున్నారు.

**ఎమ్మెల్యే కందుల, టీడీపీ నేతల సహకారం మరువలేనిది**

ఈ ఏడాది మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయంలో ప్రత్యేక పూజలు జరగడం, తొలి సారిగా తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చకచకా జరిగిపోవడం చాలా శుభపరిణామమని భక్తులు అంటున్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుటుంబ సహకారం మరువలేనిదని చెబుతున్నారు. మహాశివరాత్రి నాడు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయడంపై భక్తులు ప్రశంసించారు. రథోత్సవాన్ని సైతం అనుకున్న సమయానికే ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అంగరంగ వైభవంగా నిర్వహించడం పట్ల ప్రజలు కథ కథలుగా చెప్పుకుంటున్నారు. శివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, ఇతర టీడీపీ నేతల సహకారంతో విజయవంతంగా ముగించడం జరిగిందని ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య అన్నారు.

**కందుల కుటుంబానికి రుణపడి ఉంటా**

తన పై ఎంతో నమ్మకంతో శివాలయం అభివృద్ధికి తాను కృషి చేస్తానని నమ్మి తనకు ఛైర్మన్ పదవి ఇచ్చిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుటుంబానికి తాను ఎళ్ళవేళలా రుణపడి ఉంటానని శివాలయం ప్రతి పాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య చెప్పారు. ఎమ్మెల్యే కందుల సహ కారంతో శివాలయాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి పరచి వచ్చే మహాశివరాత్రి నాటికి భక్తులకు సకల సౌకర్యాలతో వేడుకలు నిర్వహించుకునేలా కృషి చేస్తానన్నారు. అలాగే తెప్పోత్సవాన్ని సైతం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు.

**శివాలయం అభివృద్ధి చేయడం నా బాధ్యత**

తనకు మార్కాపురం – పొదిలి రెండు కళ్ళులాంటివని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. తాను మార్కాపురంతో పాటు పొదిలిని కూడా సమాన దృష్టితో చూస్తానని చెప్పారు. అభివృద్ధి విషయంలోనూ ఎలాంటి బేధాలు లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ క్రమంలో పొదిలిలోని శివాలయాన్ని అభివృద్ధి పరిచే బాధ్యత తన పై ఉందన్నారు. దేవాదయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో సంప్రదించి దేవాదయశాఖకు సంబంధించిన నిధులను తెప్పించి ఆలయానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తానన్నారు. అదే విధంగా ఆలయంలో అధునాతన గాలిగోపురాలు, ఇతర నగీషీలు నిర్మించేందుకు కృషి చేస్తానని చెప్పారు. పొదిలి పట్టణం అంటే ప్రజలందరికీ శివాలయం గుర్తుకు వచ్చేలా శివాలయానికి వన్నె తెస్తానని ఆయన తెలిపారు. ప్రజలు కూడా శివాలయం ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకట రామయ్యను కలుపుకుని పోతూ శివాలయం అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు.

---

# ఎంఎస్ఎంఈ, పి 4 సర్వే లపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 3)

జిల్లాలో జరుగుచున్న ఎంఎస్ఎంఈ సర్వే, పి 4 సర్వే లపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని, అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, మున్సిపల్ కమిషనర్లను, ఎంపిడిఓ లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలసి, గృహ నిర్మాణాల పురోగతి, ఎంఎస్ఎంఈ సర్వే, పి – 4 సర్వే, మిస్సింగ్ సిటిజన్స్ మ్యాపింగ్, సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్, గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య ఏర్పాట్లు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, జాతీయ ఉపాధి హామీ పథకం అమలు, స్కూల్ టాయిలెట్స్ ఇన్స్పెక్షన్, తదితర అంశాలపై మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, ఏపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో జరుగుచున్న ఎంఎస్ఎంఈ సర్వే, పి 4 సర్వే లపై మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలన్నారు. ఎంఎస్ఎంఈ సర్వే ఈ నెల 15 లోగా సర్వే (తరువాయి 4లో...)



---

# బాలికల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 3)

బాలికలు స్వేచ్ఛగా ఎదిగేలా వారి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా సోమవారం ఒంగోలులోని ప్రభుత్వ ఆసుపత్రి (రిమ్స్) నుంచి నెల్లూరు బస్టాండు సెంటర్ వరకూ నిర్వహించిన క్యాండిల్ ర్యాలీని ఆమె ప్రారంభించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో మహిళలు, నర్సింగ్ కాలేజీ విద్యార్థినులు సుమారు 1000 మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వారోత్సవాలలో భాగంగా ప్రతిరోజు ఒక ఇతివృత్తంతో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే 'బాల్య వివాహాల రహిత ప్రకాశం జిల్లా' ఆవిష్కరణ కోసం ప్రజలలో చైతన్యం కలిగించేలా ఈ క్యాండిల్ ర్యాలీని చేపట్టినట్లు తెలిపారు. కనీసం 18 ఏళ్లు నిండే వరకూ ఆడపిల్లలకు వివాహం చేయకుండా వారిని చదివించాలని తల్లిదండ్రులకు కలెక్టర్ సూచించారు. (తరువాయి 4లో...)



---

# ప్రశాంతంగా పరీక్షలు జరిగేలా చర్యలు

### ఇంటర్మీడియేట్ పరీక్ష కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్
### పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అనుమానిత వ్యక్తులు ఉంటే అదుపులోకి తీసుకుంటాం
### పరీక్షలకు బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు



# ప్రశాంతంగా పరీక్షలు జరిగేలా చర్యలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 3)
జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న సందర్భంగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఒంగోలులోని సెయింట్ జేవియర్స్ స్కూల్ పరీక్షా కేంద్రాన్ని స్వయంగా తనిఖీ చేసి, అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రంలో మొబైల్ ఫోన్‌లను అనుమతించరాదని, పరీక్షా కేంద్రాల దగ్గరలో జిరాక్స్ సెంటర్లు, ప్రింటింగ్ సెంటర్లు మూయించాలని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో బయట వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులు తిరగకుండా చూడాలని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అవసరమైన కనీస వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 67 ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామని, ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ బృందాలు తిరుగుతూ ఉంటాయని, ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చేయడానికి తగిన ఎస్కార్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందిని, పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా జరగడానికి పోలీస్ శాఖ తరపు నుంచి అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో అనుమానిత వ్యక్తులు ఉన్నట్లు తెలిస్తే వెంటనే అదుపులోకి తీసుకుంటామని, విద్యా శాఖ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్ద అయినా ఎటువంటి చిన్న ఘటన జరిగిన వెంటనే డయల్.112, 100 లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ 9121102266 కు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు తాలూకా ఎస్ఐ సందీప్, సిబ్బంది ఉన్నారు.



# ఎంఎస్ఎంఈ, పి 4 సర్వే లపై ప్రత్యేక దృష్టి సారించాలి



పూర్తి చేయాలని, అలాగే పి 4 సర్వే ఈ నెల 4 వ తేదీ లోపు పూర్తి చేయాలని, నిర్దేశించిన గడువులోపు సర్వేలను పుర్తిచేయకుండా అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టరు స్పష్టం చేసారు. గృహ నిర్మాణ పధకంలో లబ్ధిదారులు వేగంగా ఇళ్ళు నిర్మించుకునేందుకు చర్యలు చేపట్టడంతో పాటు అవసరమైన పొజిషన్ సర్టిఫికెట్లను త్వరగా మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టరు ఆదేశించారు. సచివాలయ సిబ్బంది అందరూ వంద శాతం బయోమెట్రిక్ హాజరు వేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరుపై ప్రతి రోజు మానిటరింగ్ చేయాలని జిల్లా కలెక్టర్, ఎంపిడిఓలు, మునిసిపల్ కమీషనర్లను ఆదేశించారు. గృహ నిర్మాణాలకు సంబంధించి 90రోజుల పని దినాలు లక్ష్యం మేరకు కల్పించాలని జిల్లా కలెక్టర్, ఎంపిడిఓలను ఆదేశించారు. జిల్లాలో ఉపాధి హామీ పధకం కింద జరుగుచున్న పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ, ఎంపిడిఓలు, ఏపిడీలు క్షేత్రస్థాయిలో పర్యటించి ఉపాధి హామీ పనులను పర్యవేక్షించడంతో పాటు ఉపాధి హామీ పధకం కింద కేటాయించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేసేలా దృష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయిలో జరుగుచున్న అభివృద్ధి కార్యక్రమాలు పటిష్టంగా అమలు జరిగేలా ఎంపిడిఓ పూర్తి భాద్యత వహించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జడ్పి సిఈఓ చిరంజీవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకరరావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖాదికారి శ్రీనివాసరావు, డిపిఓ వెంకటనాయుడు, డ్వామా పిడి జోసఫ్ కుమార్, సిపిఓ వేంకటేశ్వరరావు, వ్యవసాయశాఖ జెడి శ్రీనివాసరావు, పశుసంవర్ధకశాఖ జేడి బేబిరాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి మునిసిపల్ కమీషనర్లు, డిఎల్‌డిఓలు, ఎంపిడిఓలు, ఈఓపిఆర్డిలు, ఎపిఓ, తదితరులు పాల్గొన్నారు.

# తన ప్రమేయం లేకుండా షాపు తెరవడం భావ్యం కాదు

రామకోటయ్య తెరిచాడు. అందులోని సామాగ్రిని విక్రయించుకుంటున్నాడు. అతని పై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని అచ్యుత ఆదినారాయణ భార్య అచ్యుత సుజాత సోమవారం యర్రగొండపాలెం పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా అచ్యుత సుజాత మాట్లాడుతూ అన్నదమ్ముల వాటాలతో ఉన్న షాపును తన భర్త చనిపోయిన తర్వాత తనకు సంబంధం లేకుండా అచ్యుత రామకోటయ్య షాపును నిర్వహించుకుంటున్నాడు. అందులో సుమారు రూ.12 లక్షలు విలువ గల సామాగ్రి ఉంది. దీంతో అతన ఒక్కడే విక్రయించుకోవడం తగదని అడ్డుతగిలానని అచ్యుత ఆదినారాయణ భార్య అచ్యుత సుజాత తెలిపింది. అప్పట్లో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా తమ ఇద్దరిని పలిపించి మాట్లాడి షాపు తీయడానికి వీలు లేదు, తీసిన యడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇరువురిని బైండోవర్ చేసుకున్నారు. అప్పట్లో షాపుకు సంబంధించిన తాళం చెవి చెరొకటి ఇచ్చారు. అప్పటి నుంచి తాను షాపు వెపు వెళ్లడం లేదన్నారు. కాగా ఈ నెల 2వ తేదిన ఇంట్లోకి సరుకుల నిమిత్తం బజారుకు వెళుతుండగా మా షాపు తెరిచి ఉండడం చూశాను. రామకోటయ్యతో గొడవపడడం ఇష్టం లేక యర్రగొండపాలెంలోని పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేశానని ఆమె తెలిపింది. న్యాయం చేయాలని కోరింది. చట్టాన్ని అతిక్రమించిన రామకోటయ్య పై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూద్దాం...

# బాలికల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత



బాల్యవివాహం చేసుకోబోనని ప్రతి ఆడపిల్ల కూడా సంకల్పం తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. బాలికల ఆరోగ్యము, హక్కులను కాపాడేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనా సుజన్, పలువురు సిడిపిఓలు, అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.








## పలువురికి సన్మానం



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 3)
వైసీపీ అధ్యక్షుడు వై.యస్.జగన్ మెహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆశీస్సులతో యర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షుడిగా నియమితులైన జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు వెంకట నారాయణరెడ్డి, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు వెన్నా శివ కృష్ణారెడ్డి, దివ్యాంగుల నియోజకవర్గం అధ్యక్షులుగా గుర్రం ముత్యాలయ్య యాదవ్ నియమించిన సందర్భంగా అందరికీ శాలువా, పూలదండలతో సన్మానించి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు వైసీపీ నాయకులు. పెద్దారవీడు వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు తోకల ఆవులయ్య యాదవ్, ఏరువ శేష, సేనారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు పాలగిరి వెంకట రామాంజిరెడ్డి, సర్పంచ్ గుడ్డెపోగు రమేష్, గుమ్మా అంకయ్య, చలిబిండి నారాయణరెడ్డి, తోకల సత్యనారాయణ, మారంరెడ్డి శివారెడ్డి, పోడతారుపు గంగూలీ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అరికట్టాలి






(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 3)
మండలంలోని నాగిరెడ్డి పాలెం ఎస్టి కాలనీలో సోమవారం అంగన్‌వాడీ సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల భాగంగా తల్లిదండ్రులకు బాల్యవాహలపై అవగాహన కల్పించారు. రమాదేవి మాట్లాడుతూ పిల్లలని బాగా చదివించి, ధైర్యంగా పెంచాలని, అలాగే చిన్నపిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులు అరికట్టాలని, ఆమె పిల్లల తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఎమ్మెస్ కే లు, అంగన్‌వాడీ టీచర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్, సర్వీస్ రోడ్డు తక్షణమే ఏర్పాటు చేయాలి

### నెల్లూరు సమస్యల పై శాసనమండలిలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 3)
నెల్లూరు చింతా రెడ్డిపాలెం నేషనల్ హైవే జంక్షన్ వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంటుందన్నారు. అటు నెల్లూరు నుంచి చెన్నై విజయవాడ వైపు వెళ్లే అధిక వాహనాలు ఈ జంక్షన్ గుండా ప్రయాణాలు సాగించడంతో పాటుగా పెద్ద ఎత్తున వాహనాలు ఈ మార్గం గుండానే నెల్లూరు నగరంలోకి ప్రవేశిస్తుంటాయని తెలిపారు. ట్రాఫిక్ రద్దీ కారణంగా ఇక్కడ ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుని ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈ ప్రాంతంలో సర్వీస్ రోడ్డు ఏర్పాటు చేయడంతో పాటు.. ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించే విధంగా సత్వరమే ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి తెలిపారు.

# మహిళాభివృద్ధికి కంకణం కట్టుకున్న సీఎం చంద్రబాబు


## యాగంటి మల్లిఖార్జునరావు



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 3)**
మహిళల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం మహిళలకు అరుదైన గౌరవం గుర్తింపు ఇస్తుందని అందులో భాగంగా నందమూరి తారక రామారావు మహిళలకు పురుషులతో పాటు ఆస్తిలో సమాన హక్కు కల్పిస్తే సీఎం చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థలైన జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచుల స్థానాల్లో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కు కల్పించారన్నారు. అదేవిధంగా ఉద్యోగాల్లో మహిళలలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని 1లక్ష2వేల మంది మహిళలకు కుట్టు మిషన్లు అందజేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఇందుకు 255 కోట్ల రూపాయలను సీఎం చంద్రబాబు నాయుడు ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బీసీ సంక్షేమ కార్పొరేషన్ ద్వారా 46044 మందికి, ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గాలకు చెందిన 45,772 మందిని, కాపు కార్పొరేషన్ ద్వారా కాపు సామాజిక వర్గానికి చెందిన 11016 మందిని ఎంపిక చేసి వారికి లబ్ధి చేకూరే విధంగా చంద్రబాబు నాయుడు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మహిళల భవిష్యత్తుపై భరోసా లభించేలా టైలరింగ్‌లో నిష్ణాతులైన వారితో 90 రోజులపాటు శిక్షణ అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. శిక్షణ అనంతరం లబ్ధిదారులకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేసే కార్యక్రమాన్ని చంద్రబాబు ప్రభుత్వం చేపట్టనున్నట్లు తెలిపారు. టైలరింగ్ శిక్షణతోనే సరిపెట్టకుండా ఈవెంట్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటులోనూ మహిళలకే ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. వాటితో పాటు బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు కార్పొరేషన్ ద్వారా అమలు చేసే స్వయం ఉపాధి పథకాల అమల్లోనూ మహిళలకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.డైరీ, గొర్రెల వంటి యూనిట్లు,జనరిక్ మెడికల్ షాప్ ల ఏర్పాటుకు ముందుకు వచ్చిన మహిళలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన పేర్కొన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉగాది నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, దీపం 2 పథకంలో భాగంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ఘనత కూడా ఆయనదేనన్నారు.అదే విధంగా రాష్ట్రంలో ఏ ఒక్క ఆడబిడ్డ పైన చిన్నపాటి అఘాయిత్యం జరిగినా ఉపేక్షించనని,కూటమి ప్రభుత్వం మహిళలల రక్షణకు అండగా ఉంటుందని సీయం చంద్రబాబు భరోసా ఇచ్చినట్లు యాగంటి మల్లిఖార్జునరావు గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఆయన వెంట వంగేపరపు కోటేశ్వరరావు, తిక్కా కొండలు యాదవ్, దేవరశెట్టి బ్రహ్మం, గాజుల చిన్న ఆంజనేయులు. మాజీ టౌన్ ప్రెసిడెంట్ వేముల దుర్గారావు 53.54.55ల బూత్ ఇన్చార్జిలు వీరేశ్వరరావు, గొర్రె వీరయ్య, దొడ్డ చందు, మస్తాన్. మల్లెల శివ తదితరులు ఉన్నారు.

# కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించాలి

ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేదు
తహసీల్దార్, ఎంపీడీవోకి వినతిపత్రం ఇచ్చిన
కాటమాల చెన్నకేశవులు



**(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 3)**
కంభం పంచాయతీ, కందులాపురం పంచాయతీలలో కుక్కల బెడద రోజురోజుకి పెరుగుతుందని, ఈ సమస్య మీద సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఫలితం లేదని చివరికి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చిన ఫలితం లేదని కాటమాల చెన్నకేశవులు అధికారులకు తెలిపారు. పగలు, రేయి తేడాలేకుండా పిల్లలు, పెద్దలు, వృద్ధులు, పాదాచారులపై అనేకసార్లు కుక్కలు దాడి చేశాయని వాహనదారులు వెళ్లే క్రమంలో వాహనాలను వెంబడిస్తూ అనేక సార్లు రోడ్డు ప్రమాదాలు జరిగాయని, ఎంతోమంది ఆసుపత్రి పాలయ్యారని, కనీసం ఇకనైనా స్పందించి కంభం, కందులాపురం పంచాయతీలలోని ప్రజలను కుక్కల బెడద నుండి కాపాడాలని కోరుతూ షెడ్యూల్ కులాల పరిరక్షణ సొసైటీ అధ్యక్షుడు కాటమాల చెన్నకేశవులు తహసీల్దార్‌కి ,ఎంపిడిఓకి వినతిపత్రం ఇచ్చారు.

# బాలికా విద్యకు ప్రాముఖ్యత ఇద్దాం

సిడిపీఓ నిలోఫర్



**(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 3)**
బాలికల సంరక్షణ, బాలికా విద్యకు అత్యధిక ప్రాముఖ్యత ఇవ్వాలని సీడీపీఓ నిలోఫర్ వ్యాఖ్యానించారు. సోమవారం స్థానిక గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని బాల్య వివాహల నిర్మూలన,బాలికా విద్య, బాలికల సంరక్షణ అంశాలపైనే అవగాహన కలిగించి, సంతకాల సేకరణ, ప్రతిజ్ఞ చేయించారు. బాలికలందరు, ప్రతి ఒక్కరూ ఓ మొక్క నాటి సంరక్షణ బాధ్యతలను చేపట్టేలా అవగాహన కలిగిస్తూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు, సమానత్వం, సహృద్భావనలను వివరిస్తూ, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారతకు శ్రీకారం చుట్టారు. బాల్యవివాహాల దుష్పరిణామాలను,బాలికా విద్య ఆవశ్యకతను విద్యార్థినిలకు వివరించి చైతన్యం కలిగించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల విద్యార్థులు,ప్రిన్సిపాల్ చాముండేశ్వరి, ఐసిడిఎస్ పర్యవేక్షకురాలు నాగ చెంచులక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# 6న భారత చైతన్య యువజన పార్టీ యువజన విభాగం శిక్షణ తరగతులు నూతన కమిటీ ఎన్నిక

భారత చైతన్య యువజన పార్టీ
మాజీ రాష్ట్ర సమన్వయ సారథి మిరియం శ్రీనివాసులు




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 3)**
ఈ నెల 6వ తేదీ విజయవాడలో భారత చైతన్య యువజన పార్టీ యువజన విభాగం శిక్షణ తరగతులు, నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందని భారత చైతన్య యువజన పార్టీ మాజీ రాష్ట్ర సమన్వయ సారథి మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు . విజయవాడలో ఎన్టీఆర్ కాలనీ ఎన్ హెచ్ 16 సర్వీసు రోడ్డు నందు బీసీవై పార్టీకి అనుబంధంగా యువత రాజకీయాలలో ముఖ్యమైన పాత్ర పోషించాలని ఉద్దేశంతో జాతీయ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ , యువ దళం పేరుతో యువజన విభాగా కమిటీ ఏర్పాటు చేస్తూ యువతకు పార్టీలో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఉద్దేశంతో ఆరో తేదీ నాడు ఉదయం 10 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రాజకీయ శిక్షణతో పాటు నూతన కమిటీ ఎన్నిక చేసి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ఎండగడుతో ప్రజా ఉద్యమాలు చేయాలని ఉద్దేశంతో రామచంద్ర యాదవ్ యువజన విభాగానికి సమర్థులైన యువతకు బాధ్యతలు అప్పగిస్తున్న సందర్భంగా రాష్ట్రంలోని రాజకీయాలపై ఆసక్తి కలిగిన యువత పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శ్రీనివాసులు ఒక ప్రకటనలో యువతకు విజ్ఞప్తి చేశారు.

# 16న హలో మాల..చలో ఒంగోలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 3)**
మాలల సాంస్కృతిక కళా జాతరలకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరణ చేశారు రాజోలు ఎమ్మెల్యే వరప్రసాదరావు , మాల కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ పెదపూడి.విజయ కుమార్, మాల మహాసభ జాతీయ అధ్యక్షులు మాన్యశ్రీ మల్లెల వెంకటరావులు. కార్యక్రమంలో కార్యక్రమం నిర్వాహకులు,మాలమహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ దండేల కృష్ణ ,దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు ,ఉమ్మడి ప్రకాశం జిల్లా మాల సంఘాల జేఏసీ కన్వీనర్ మేడి కొండ మురళీ మోహన్ పాల్గొన్నారు.



# అద్దంకి శ్రీధర్ బాబుకి పొగాకు రైతుల సన్మానం




**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 3)**
గత ఏడేళ్లుగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు పొగాకు బోర్డులో వివిధ హొదాలలో పనిచేసి బదిలీ అవుతున్న సందర్భంగా పొగాకు బోర్డు రైతుల ఆధ్వర్యంలో సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు , పొగాకు బోర్డు సిబ్బంది ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు చేసిన మంచి పనులను కొనియాడారు. అద్దంకి శ్రీధర్ బాబు రైతులకి గత రెండేళ్లలో ఎటువంటి పెనాల్టీ లేకుండా అధికంగా పండించిన పొగాకును అమ్మించుట ద్వారా దాదాపు రైతులకు 100 కోట్లు పైగా లాభం చేకూర్చారని, అలాగే పొగాకు చూరను వేలం ప్రక్రియ ద్వారా అమ్మించి, పొగాకు అమ్మకాలు రైతుల అకౌంట్లోకి 15 రోజుల నుండి 8 రోజులుకు తగ్గించి వారి అకౌంట్లోకి జమ చేసే విధంగా చర్యలు చేపట్టారు. పొగాకు రైతులకు కావలసిన ఇతర ఇన్‌పుట్ సకాలంలో అందించడం, రైతు బ్యారన్ ఇన్సూరెన్స్ 2 లక్షల నుండి 6 లక్షల వరకు, పర్సనల్ ఇన్సూరెన్స్ 1 లక్ష నుండి 5 లక్షల వరకు పెంచడం, వివిధ కార్యక్రమాలు చేపట్టారు పొగాకు బోర్డు ఆధునీకరణకై సుమారు కోటి యాభై లక్షలు రూపాయలతో పొగాకు బోర్డు వేలంకేంద్రమును ఆధునీకరణ చేపట్టడం జరిగిందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ పొగాకు రైతులకు సేవ చేసుకునే అవకాశం దొరికినందుకు చాలా సంతోషంగా ఉందని, రైతులు అడిగిన ప్రతి రైతు అభ్యర్థనను అన్నిటినీ పరిష్కరించి రైతులు సంతోషంగా ఉండేటట్లు పొగాకు రైతుల అభివ ృద్ధికి పొగాకు బోర్డు ఎల్లవేళలా కృషి చేస్తుందని గత నాలుగేళ్లుగా పొగాకు రైతులకు మంచి ధరలు ఇప్పించడంలో పొగాకు బోర్డు తన వంతు కృషి చేసిందని పొగాకు రైతులు అందరూ గత ఏడేళ్ల కాలంలో అన్ని విధములుగా సహాయ, సహకారములు తనకు సహకరించినందుకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు ప్రాంతీయ అధికారి ఎం. లక్ష్మణరావు, వేలం నిర్వహణ అధికారి (ఆక్షన్స్) కే.వి. రామాంజనేయులు మరియు కందుకూరు 1, 2 వేలం నిర్వహణ అధికారులు ఎమ్ కిరణ్, బి చంద్రశేఖర్, సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్లు శివ కుమార్, రాజ్ గోపాల్, పొగాకు బోర్డు సిబ్బంది, రైతు నాయకులు తాటికొండ రమణయ్య, గుండాల కొండారెడ్డి, వడ్లమూడి రామకృష్ణ, పొగాకు రైతులు పాల్గొన్నారు.




# రైతు, రైతు బంధువుల సమక్షంలోనే భూములు రీసర్వే

కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, మార్చి 3)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వేలో సమయంలో భూములకు సంబంధించిన రైతులు లేదా వాళ్ల బంధువులు సమక్షంలోనే సర్వే చేసి హద్దులు చూపిస్తామని కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి తెలిపారు. సోమవారం మర్రిపూడిలో జరిగిన స్పెషల్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజా సమస్యలకు పరిష్కార దిశగా మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి గార్లపేటకు వచ్చిన సందర్భంలో సోమవారం జరిగే గ్రీవెన్స్ డే కార్యక్రమానికి వెళ్లాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మంత్రి ఆదేశాలకు అనుగుణంగా ఆర్డీవో స్పెషల్ గ్రీవెన్స్ డే ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో కేస్వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కనిగిరి డివిజన్ పరిధిలో రెవిన్యూ గ్రామసభల్లో 4900 అర్జీలు



వచ్చాయని,వాటికి సంబంధించి 500 అర్జీలు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని ఆర్డిఓ తెలిపారు, గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారిలో మరి కొంతమందికి నష్టపరిహారం రాలేదని విలేకరులు అడగగా జీరో అవార్డు కింద ప్రభుత్వానికి భూములు కోల్పోయిన జాబితాను పంపించడం జరిగిందని ప్రభుత్వ నుండి అనుమతి వచ్చాక నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తామన్నారు. గార్లపేట ఎస్టి కాలనీలో అర్హులైన వారందరికీ మంత్రి ఆదేశాల మేరకు ఇండ్ల స్థలాలు,ఇండ్ల పట్టాలు ఇచ్చేందుకు ఎంక్వయిరీ చేస్తున్నామని తెలిపారు,ఈరోజు జరిగిన గ్రీవెన్స్ డే లో 10 అర్జీలు వచ్చాయని తాసిల్దార్ జ్వాల నరసింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగదీష్,హౌసింగ్ ఏఈ భూపతి,ఐసిడిఎస్ సూపర్వైజర్ సుచరిత,ఏపీఓ రాంబాబు,ఆర్.ఐ బత్తుల శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# మిర్చి క్వింటాలు రూ.25 వేలకు కొనుగోలు చేయాలి

ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రైతులు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 3)**
మిర్చి క్వింటాలు రూ. 25 వేలకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం చీడ పీడలు, అకాల వర్షాల కారణంగా మిర్చి దిగుబడులు గణనీయంగా తగ్గాయి. అధికభాగం ఒక ఎకరాకు 3 నుండి 10 క్వింటాల మధ్యనే దిగుబడులు వస్తాయి. చీడపీడలు అధికమై ఇతర పెట్టుబడులు పెరిగిన కారణంగా ఎకరాకి రూ. 2 లక్షల నుండి 2.5 లక్షల మధ్య ఖర్చు అవుతున్నది. కౌలు చెల్లించిన కౌలు రైతులకు అదనంగా ఖర్చు అవుతున్నది. కానీ మార్కెట్ ధరలు చూస్తే ప్రతి క్వింటా ఒక్కింటికి రూ. 10 నుండి 14 వేల మధ్యనే ఉన్నది. పెరిగిన ఖర్చులు, తగ్గిన దిగుబడి మార్కెట్ ధరలను చూసినట్లయితే ప్రతి ఎకరాకు రూ. 50 వేల నుండి 1 లక్ష వరకు నష్టం వచ్చే పరిస్థితి కనబడుతోంది. గత సంవత్సరం కూడా ధరలు లేని కారణంగా అధిక శాతం పంట కొందరు తక్కువ ధరలకే అమ్మి నష్టపోగా మిగతాది కోల్డ్ స్టో రేజిలలోనే ఉందన్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వం క్విటాకు రూ.25 వేలు చొప్పన కొనుగోలు చేస్తే తప్ప రైతులు కోలుకోలేరు. కానీ ప్రభుత్వ వారు నిర్ణయించిన ధర రూ.11,781 రైతులను ఏమాత్రం ఆదుకోలేదు. ఇది రైతులకు ఆమోదయోగ్యమైనది కాదు. ప్రభుత్వం ప్రతి క్విటాకు రూ. 25 వేలు చొప్పున కొనుగోలు చేస్తే తప్ప రైతులు నష్టాల ఊబి నుండి బయటపడలేరు. కావున ప్రభుత్వం క్వింటాకు రూ.11,781 నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని రూ.25 వేలకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవలసిందిగా కోరుతున్నారు.

# 24 గంటల్లో రైతు ఖాతాలోకి నగదు జమ




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 3)**
సంగం సొసైటీలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తోలిన 24 గంటల్లో రైతు ఖాతాలోకి నగదు జమ కావడంపై హర్షం వ్యక్తం చేశారు రైతు శ్రీహరి రెడ్డి.
కూటమి నాయకులకు, ప్రభుత్వానికి, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి, జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రైతు శ్రీహరి రెడ్డి తెలిపారు.
రైతులు తప్పనిసరిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతు శ్రీహరి రెడ్డి సూచించారు.

# అప్కాస్ రద్దు ఆలోచన ఉపసంహరించుకోవాలి

## ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్,ఏఐటీయూసీ జిల్లా సమితి పిలుపు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 3)

రాష్ట్ర ప్రభుత్వం అప్కాస్ విధానం రద్దుచేసి, ప్రైవేట్ కాంట్రాక్ట్ విధానం తేవాలని ప్రకటించడం ఉపసంహరంచుకోవాలని ఏ. పి. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు యస్. డి.సర్దార్ డిమాండ్ చేశారు. ఏ. పి. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అప్కాస్ రద్దు విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని, కార్మికులని ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పజెప్పడం సరికాదని ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఒంగోలు నగరంలో పనిచేసిన మేస్త్రీలను విధుల్లోకి తీసుకోవాలని, ఐదు నెలలైనా పాలకుల స్పందించలేదని, కార్మికులపై రాజకీయ జోక్యం ఆపాలని, కార్మికులందరిని పర్మిట్ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పచెపితే వేతనాలు, పియఫ్ ఈఎస్ఐలు సరిగా చెల్లించరని, కార్మిక వర్గం శ్రమదోపిడికి గురవుతుందని విధానాన్ని విరమించుకోవాలని మున్సిపల్ కార్మికులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి, పక్కా గృహాలు నిర్మించాలని, మున్సిపల్ వర్కర్స్ కాలనీలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీజిల్లా నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో కార్మికుల సమస్యలు తీ ర్చటంలో పాలకులు అధికారులు విఫలమయ్యారని, కార్మికులపై రాజకీయ కక్ష సాధించే విధానాలు జరిగిన అధికారులు రాజకీయానికి వత్తాసు పలుకుతున్నారని, గత సమ్మె కాలంలో వేతనల పెండింగ్, వేతనాల పెంపు ప్రభుత్వంతో అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంచివ్వాలని, మరణించిన కార్మికుల వారి కుటుంబ సభ్యులను విధుల్లోకి తీసుకోవాలని, ఇంజనీరింగ్ ఒప్పంద సిబ్బందికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ఇంజనీరింగ్ కార్మికులకు కూడా హెల్త్ అలవెన్స్ అమలు చేయాలని, పర్మినెంట్ కార్మికులకు మూడు సంవత్సరాలుగా సరెండర్ లీవ్ డబ్బులు ప్రభుత్వం విడుదల చేయాలనీ, బట్టల కుట్టుకు రూ. 1000పెంచి ఇవ్వాలని, డిమాండ్ చేశారు .యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నాసర్ మాట్లాడుతూ రాష్ట్ర మొత్తం మీద పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు మరవరాని అని ఒ పక్క ప్రభుత్వం చెబుతూనే వారి శ్రమ ను దోచుకుంటున్నారని అలాంటి కార్మికులకు కనీస వేతన అమలు చేయకుండా తక్కువ వేతనం ఇస్తూ దోచుకుంటున్నారని వారికి కూడా కనీస వేతనం అమలు చేయాలన్నారు ఈ ధర్నాకి ఆదినారాయణ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకి 36 వేల రూపాయలు అమలు చేయాలని కార్మికుల న్యాయమైన సమస్యల ఎస్టియు పూర్తి మద్దతుగా ఉంటుందన్నారు. వినతి పత్రం ఏఐటీయూసీ జిల్లా సమితి తరపున రాష్ట్ర ప్రభుత్వానికి అంద చేయవలసిందిగా డీఆర్వో ఓబులేసుకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు హరి బాబు,కిరణ్, శేషయ్య, చెన్నయ్య, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# ఎటు నుంచి ఏ పురుగు వస్తోందో..?

వీధి లైట్లు లేవు
అంగన్‌వాడీ స్కూల్ లేదు
కనీసం స్మశానానికి కూడా దారి లేదు
కుమ్మరి కండ్రిగను కన్నెత్తి చూడని అధికారులు
ప్రభుత్వాలు మారినా..మారని తలరాతలు
ఆవేదన వ్యక్తం చేస్తున్న గిరిజన కాలనీ వాసులు



(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, మార్చి 3)

తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం శ్రీధనమల్లి పంచాయతీలో ఉన్న కుమ్మరి కండ్రిగ గ్రామంలో మనిషి చనిపోయిన తర్వాత స్మశానానికి తీసుకు వెళ్ళడానికి సరైన దారి లేదని గ్రామస్తులు తెలియజేశారు. మా కుమ్మరి కండ్రిగ కాలనీలో సుమారు 20 మంది చిన్న పిల్లలు ఉన్నారని, మా గ్రామంలో మినీ అంగన్వాడి స్కూల్ ఏర్పాటు చేస్తే అందరు పిల్లలు అంగన్వాడి స్కూలు వెళ్లి చక్కగా చదువుకుంటారని తెలిపారు. మాకు ఎంత తొందరగా అంగన్వాడి స్కూలు వస్తే మా పిల్లలు భవిష్యత్తు బాగుపడుతుంది అని మా పిల్లలు శ్రీధనమల్లికి వెళ్లాలంటూ చాలా ఇబ్బందిగా ఉందని, సుమారుగా ఒక కిలోమీటర్ దూరం ఉంటుందని వివరించారు. కనీసం వీధిలైట్లు కూడా లేవని, మా కాలనీ ఇళ్లు చుట్టూ పొలాలు. ఎటు వైపు నుంచి ఏ పురుగు వస్తుందో, ఏ పాము వస్తుందో తెలియని పరిస్థితుల్లో బతుకుతున్నామని, దొరవారిసత్రం మండలంలో శ్రీధర్ మల్లి పంచాయతీలో మాది ఒక గిరిజన కాలనీ ఉంటుందని, అధికారులు మేల్కొని పట్టించుకోవాలని కోరుతున్నారు. ఎన్నో ప్రభుత్వాలు మారినా స్థానిక నాయకులు మారుతున్నా మా తలరాతలు మాత్రం మారడం లేదని తెలిపారు. అవసరానికి ఓట్లు అడిగి మావద్ద ఓట్లు వేయించుకొని వారు గెలిచిన తర్వాత మీరు ఎవరో మేము ఎవరో అనే లెక్కలో ఉన్నారని, సంబంధించిన అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని కుమ్మరి కండ్రిగ గ్రామస్తులు కోరుతున్నారు.

# జిఎంసి బాలయోగికి ఘన నివాళి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 3)

నాగులుప్పలపాడు మండలం, ఉప్పుగుండూరు గ్రామ శివార్లలోని పరిసర ప్రాంతంలో మాజీ లోక్‌సభ స్పీకర్ జిఎంసి బాలయోగి 23వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు వాసుమల్లి నాగార్జున మాట్లాడుతూ ఓ సామాన్య దళిత కుటుంబ ఒక మారుమూలకు గ్రామంలో 1951 అక్టోబర్ 1వ తేదీన తూర్పుగోదావరి జిల్లా ఎదురులంక గ్రామంలో గన్నయ్య, సత్యమ్మ దంపతులకు బాలయోగి జన్మించిన వ్యక్తి దేశ అత్యున్నత ప్రజాస్వామ్య సభకు స్పీకర్‌గా ఎన్నుక కావడమే కాదు, ప్రజాస్వామ్య విలువలను ఇనుమడింప చేసిన వ్యక్తిగా ప్రపంచ ప్రజాస్వామ్యవాదులతో కీర్తి ప్రతిష్టలను అందుకొని దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన స్వర్గీయ జీఎంసీ బాలయోగి అని అన్నారు.దేశంలో సంకీర్ణ రాజకీయాలు నడుస్తున్న సమయంలో 1998వ సంవత్సరంలో అనూహ్య పరిణామాల మధ్య లోక్సభ స్పీకర్‌గా ఎన్నికై సభను నడిపించడంలో తనదైన ముద్ర వేశారని అన్నారు.2002 మార్చి మూడవ తేదీన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించడం జరిగిందన్నారు. యాదల నాగరాజు మాట్లాడుతూ హరిజన అనే పదాన్ని నిషేధించడం ద్వారా దళిత వర్గాల మనసును గెలిచారనీ అన్నారు. లోక్ సభ స్పీకర్‌గా క్షణం తీరిక లేకుండా గడుపుతున్న సమయంలో కూడా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న అమలాపురం నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేయలేదని అన్నారు.కందుల కృష్ణ బాబు మాట్లాడుతూ అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని, కోటిపల్లి నర్సాపురం రైల్వే లైన్ కు శ్రీకారం చుట్టారన్నారు. సౌకర్యం లేని అనేక లంక గ్రామాలకు ప్రయాణ సౌకర్యం కల్పించిన ఘనత ఆయనదేని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలగతోటి సుబ్బయ్య,మసిముక్కు వెంకటేశ్వర్లు, గోగులుమూడి మదన్, మెకానిక్ శివ,నూకతోటి కోటి,కుంభ శ్రీను, పక్కేల అనిల్, సవనం శ్యామ్,బాబు, ఉండా నారాయణ,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టుకు రెండు వేల కోట్లు నిధులు కేటాయించాలి

## సిపిఎం హెచ్‌ఎంపాడు ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో నిరసన

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, మార్చి 3)



వెలుగొండ ప్రాజెక్టుకు రెండు వేల కోట్లు నిధులు2025–2026 సంవత్సరం బడ్జెట్లో కేటాయించాలని సవరణ బడ్జెట్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వెలుగొండకు నిధులు సమకూర్చి ఖర్చు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం హెచ్ఎం పాడు ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం దగ్గర ప్లే కార్డులు ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమంలో పార్టీ నాయకులు బడుగు వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గత ప్రభుత్వ లాగానే ఈ ప్రభుత్వం కూడా వెలుగొండ ప్రాజెక్టును సాగదీత కార్యక్రమంగా తీసుకుందన్నారు రెండేళ్లలో వెలిగొండ ప్రాజెక్ట నీళ్లు ఇస్తామని చెప్పినటువంటి నేటి పాలకులు అందుకు అవసరమైన బడ్జెట్ కేటాయించకుండా ఎలా నీళ్లు ఇస్తారని ప్రశ్నించారు 4 వేల కోట్లు నిధులు అవసరమై ఉండగా 390 కోట్లు మాత్రమే కేటాయిస్తూ మేము పూర్తి చేస్తామంటే నమ్మటానికి జనం సిద్ధంగా లేరన్నారు ముంపు బాధితులకు వెయ్యి రెండు కోట్లు ఇవ్వాల్సి ఉందని బాధ్యతలు నిధులు కేటాయించి వారిని అక్కడ నుండి తరలించకుండా నీళ్లు వదిలి భూములు విలువైన స్థలాలు ఇల్లు త్యాగం చేసిన బాధితులను వెలుగొండ నీళ్లలో ముంచుతారని ప్రశ్నించారు మాటల గారడి మాని వాస్తవ పరిస్థితి ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. నిధులు ఇవ్వకుండా నీళ్లు ఇస్తామంటే ప్రజల్ని పాలకులు నమ్మరు అని చెప్పేసి గుర్తు చేశారు. వెలుగొండ జలాల కోసం అనేక సంవత్సరాలుగా ప్రజలు ఎదురు చూస్తుంటే ప్రజల ఆకాంక్షను రాజకీయ పార్టీలు ఓట్ల రూపంలో సొమ్ము చేసుకుంటూ అధికారాన్ని చిక్కించుకొని దోబూచులాడటం న్యాయం కాదన్నారు వెలుగొండ పేరుతోటి ఓట్లు వేయించుకొని వెలుగొండ ప్రజలను మోసం చేస్తుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు . జిల్లాలో ఉన్న వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోని శాసనసభ్యులు అందరూ పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్సీలు,రాజ్యసభ సభ్యులు ఈ విషయంపై పట్టుబట్టి ప్రభుత్వాన్ని ఒప్పించి సాధించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలను అసెంబ్లీలో చర్చించి నా మాత్రాన పరిష్కారం కావని, పరిష్కారం కోసం పట్టువదలని విక్రమార్కుల్లాగా సాధించేదాకా ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గూడూరు కొండయ్య ,నాగులూరి వెంకటేశ్వర్లు, గురునాథం రాములు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# మహిళలే అన్ని రంగాల్లో ముందంజ

## సిడిపిఓ సరోజినీ





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 3)

రానున్న రోజుల్లో మహిళలే అన్ని రంగాలలో ముందుండాలని కనిగిరి సీడీపీఓ సరోజినీ అన్నారు. సోమవారం కనిగిరి పట్టణంలో మహిళా దినోత్సవం పురస్కరించుకొని మూడవ రోజు సంతకాల సేకరణలో సిడిపిఓ సరోజినీ మొదటి సంతకం చేసి సంతకాల సేకరణకు నాంది పలికారు. అనంతరం మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేయించారు. మత పెద్దలతో కలిసి క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిడిపిఓ సరోజినీ మాట్లాడుతూ వివక్షత, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ఈ దినోత్సవం ఒక వేదికగా పనిచేస్తుందన్నారు.ప్రపంచ జనాభాలో దాదాపుగా 50 శాతం మహిళలు ఉన్నారు. ఉపాధిలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం వల్ల మహిళా శ్రామిక శక్తి రేటు పెరుగుతుందన్నారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించడం వల్ల విభిన్న దృక్పదాలు ప్రతిభ వెలుగులోకి వస్తాయన్నారు. అన్ని రంగాలలో మహిళలు చేర్చుకోవడం వల్ల లింక పక్షపాతం తొలగిపోతుంది. తద్వారా గృహహింస లైంగిక వేధింపులు మొదలైనవి తొలగిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఎంవిఎస్ పార్వతి, సుమతి, నాగమల్లేశ్వరి, ధనలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివితే అద్భుత విజయాలు సాధించవచ్చు

## డాక్టర్ కొండవీటి రాంకోటయ్య



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 3)

ప్రతి విద్యార్థి ఇష్టంతో మరియు ఆరోగ్యాన్ని పరిరక్షించుకుంటూ చదివితే అద్భుతమైన విజయాలను సాధించవచ్చని సీనియర్ డాక్టర్, రోటరీ క్లబ్ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ కొండవీటి రామకోటయ్య తెలిపారు. సోమవారం ప్రభుత్వ ఆడపిల్లల హరిజన గిరిజన ఆశ్రమ పాఠశాల, ఎత్తిపోతల ఇందు పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారి ఆధ్వర్యంలో పరీక్షలు రాసే విధానంపై మోటివేషన్ ,ఆరోగ్య సమస్యలపై అవగాహన అనే అంశంపై ప్రత్యేక తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రోటరీ క్లబ్ అధ్యక్షురాలు కొండవీటి కృష్ణకుమారి, సెక్రెటరీ నిమ్మగడ్డ సురేఖ, ట్రెజరర్ అన్నపురెడ్డి లక్ష్మి మాట్లాడుతూ పరీక్షలు అంటే భయపడకుండా, ఒక మంచి ప్రణాళికతో, సమయ అనుకూలంగా మరల్చుకుని చదువుకోవడం ద్వారా పరీక్షలలో మంచి ఫలితాలను పొంది ,మంచి భవిష్యత్తును సాధించాలని ఆకాంక్షించారు. పదో తరగతి పరీక్షలు జీవితానికి తొలిమెట్టని, అద్భుతమైన ఫలితాలను పొందడం ద్వారా పాఠశాల ఉపాధ్యా యులకు, తల్లిదండ్రులకు, చదువుతున్న పాఠశాలకు కూడా మంచి ఖ్యాతిని ఇవ్వాలని ప్రోగ్రాం కన్వీనర్ పఠాన్ నాగూర్ వలి, సత్య ప్రసాద్, కూరపాటి శివ. కోరారు. పరీక్షకు హాజరైన విద్యార్థినులు అందరికీ పరీక్ష రాసేందుకు అవసరమగు సామాగ్రిని అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయిని దుర్గా భవాని, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పై సత్వరమే చర్యలు తీసుకోవాలి

బాధితులకు న్యాయం అందేలా చేయాలి
జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్
ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు
పోలీస్ గ్రీవెన్స్‌కు 78 ఫిర్యాదులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 3)

ప్రజా ఫిర్యాదులను పరిష్కారించుటకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ , పోలీస్ అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రజలు వారి ఫిర్యాదుల గురించి జిల్లా ఎస్పీ , పోలీస్ అధికారులకు విన్నవించుకున్నారు. నడవలేని పరిస్థితిలో వచ్చిన ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అందిన ఆయా ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, చీటింగ్, జాబ్ ఫ్రాడ్, భూ వివాదాలు, ఇతర సమస్యల గురించి ప్రజా ఫిర్యాదులు వచ్చాయి. ఉద్యోగాల కోసం ఎదురుచూసే యువత అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని కొంత మంది వ్యక్తులు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి సులభంగా వారిని మోసం చేస్తున్నారని, అలాంటి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. మాయ మాటలు చెప్పి జాబ్ మోసాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

**ఫిర్యాదుల్లో కొన్ని....** తన కుమార్తె వివాహం, చదువు నిమిత్తం దాచుకున్న ఐదు లక్షలు డబ్బులు చీమకుర్తి మండలానికి చెందిన ఒక వ్యక్తి గృహం కొనుగోలు నిమిత్తం అప్పుగా తీసుకొని నాలుగు నెలలు తిరిగి ఇస్తానని చెప్పి, మూడు సంవత్సరాల గడుస్తున్నా ఇవ్వటం లేదని, డబ్బులు అడుగుతుంటే దాడి చేయటానికి వస్తున్నారని నేలటూరుకు చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేసింది. తనతో పాటు మరో ఐదుగురికి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి ఎంప్లాయిమెంట్ ఆఫీస్ కు చెందిన ఒక వ్యక్తి ఒక్కొక్కరి వద్ద నుండి రూ.1,50,000 డబ్బులు తీసుకొని, ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేయడమే కాకుండా కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని, తనకు న్యాయం చెయ్యమని దర్శి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేసింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సీఐ యన్ శ్రీకాంత్ బాబు, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ శ్రీకాంత్, సీసీఎస్ సీఐ జగదీష్, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐలు రజియా సుల్తాన్, ప్రభాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# సాధికార సర్వేలో నమోదు చేసిన దాన్ని రద్దు చేయాలి

గ్రీవెన్స్‌లో కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజకు వినతి పత్రం అందజేసిన అంగన్‌వాడీ హెల్పర్స్








**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 3)**
సాధికార సర్వేలో అంగన్వాడి ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి నెలకు రూ.12 వేలు జీతం ఇస్తున్నట్లుగా నమోదు చేసిన దానిని, తక్షణమే రద్దు చేయాలని కోరుతూ సోమవారం కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజకు సిఐటియు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హెల్పర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు బి వరలక్ష్మి, కే శైలజ, కమతం అనురాధ, సుమ, ఎస్ కే షాహినా మాట్లాడుతూ సాధికార సర్వేలో ప్రభుత్వ ఉద్యోగులుగా మమ్మల్ని గుర్తించి, నెలకు 12వేలు జీతం అని నమోదు చేయడం వల్ల, హెల్పర్లుగా మేము తీవ్రంగా నష్టపోయామని సబ్ కలెక్టర్ దగ్గర ఆవేదన వ్యక్తం చేశారు. హెల్పర్లైన ఎస్సీ, ఎస్టీలకు ఉచిత కరెంటు అమలు కావడం లేదని, ఉచిత గ్యాస్, తల్లికి వందనం అమలు కావడం లేదని, మాలో చాలామందికి ఇండ్ల స్థలాలు లేవు, పక్కా గృహాలు లేవు వీటన్నిటికీ మేము నోచుకోలేకపోతున్నామని, గత ప్రభుత్వ హయాంలోనే మాకు ఈగతి పట్టిందని, కనీసం ఈ ప్రభుత్వం అయినా, సాధికార సర్వేలో నమోదు చేసిన అంశాలను వెంటనే రద్దు పరచాలని, లేకుంటే నెలకు 12 వేల రూపాయల లెక్కన మాకు రావాల్సిన బకాయిలు వడ్డీలతో సహా చెల్లించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు జివిబి కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు రోజువారి పనులకు వెళ్తూ 500 రూపాయలకు తగ్గకుండా తెచ్చుకుంటున్నారని, కానీ ఉదయం నుండి సాయంత్రం వరకు ఇదే పనిలో ఉన్న హెల్పర్లకు మాత్రం 230 రూపాయలు రావడం దుర్మార్గం అని, పెరిగిన ధరలతో ఆయా కుటుంబాలు ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సాధికార సర్వేలో నమోదు చేసిన దాన్ని రద్దు చేయాలని, లేకుంటే అంగన్వాడి హెల్పర్లు అందరినీ మార్చి 10వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడతామని సిఐటియు జిల్లా నాయకులు హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఉలవపాడు ప్రాజెక్ట్ బి వరలక్ష్మి, కాకర్ల శైలజ, ఎస్కే షాహినా, లోకేశ్వరి, కోటేశ్వరి, బి తెరిసా, గుడ్లూరు నుండి సుమ, ప్రభావతి, ఎస్. కే ఖజాబి, దయమ్మ, కందుకూరు ప్రాజెక్టు నుండి కమతం అనురాధ, నాదెండ్ల అనిత, ఎస్ కె కరీమా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దువ్వూరి జాన్, తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ ఓనర్స్‌ను బెదిరించే వారిపై చర్యలు తీసుకోవాలి

## ఒంగోలు టిప్పర్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 3)**
నెల్లూరు నుంచి ఒంగోలులోని ఇసుక యార్డుకు టిప్పర్ల ద్వారా గత 3 నెలల నుంచి ఇసుక తోలించుకొని డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తూ టిప్పర్ ఓనర్స్‌ను బెదిరించే వారిపై చర్యలు తీసుకోవాలని ఒంగోలు కలెక్టరేట్ వద్ద సోమవారం నిరసన తెలిపారు. ప్రకాశం జిల్లా, ఒంగోలు టిప్పర్ యునియన్ అసోసియేషన్‌కు సంబంధించిన కొంత మంది సభ్యులు ఒంగోలులోని ఇసుక యార్డుకు గత 3 నెలల నుంచి ఇసుక తోలించుకొని డబ్బులు ఇవ్వకుండా వారిని ఇసుక యార్డు చుట్టూ తిప్పుకుంటూ వారికీ ఎటువంటి సమాధానం చెప్పకుండా మేము ఇవ్వము మీకు దిక్కున్నచోట చెప్పుకోండి, అనంతరం మీ టిప్పర్ల ద్వారా ఇసుక తీసుకురాకూడదు. ఒంగోలు లోని గృహ నిర్మాణదారులకు ఇసుకు సప్లై చేయకూడదన్నారు. మేము అధిక రేట్లకు ఇసుక అమ్మాలి, మీరు తక్కువ రెట్లకు ఇసుక సప్లై చేయకూడదని దౌర్జన్యంగా అధికారులను ఉసిగొల్పి మా యునియన్ సభ్యుల లారీలను కట్టడి చేస్తూ మీరు ఇసుక తోలితే మీ టిప్పర్ల మీద కేసులు బుక్ చేస్తాము. ఇసుక యార్డు వారితో మాట్లాడుకున్న తర్వాత మీరు ఇసుక తోలండని అధికారులు మమ్మల్ని బెదిరిస్తున్నారు. లారీ ఓనర్స్ టాక్సీలు కట్టలేక, డ్రైవర్లకు జీతాల్వి లేక , లారీ కిస్తీలు కట్టలేక కుటుంబ పోషణ జరగక ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితికి తీసుకు వచ్చారు. కామందుల వారు మాయందు దయవుంచి మాకు డబ్బులు ఇప్పించ వలసినదిగా కోరారు.

**యార్డు వారి నుంచి సభ్యులకు రావలసిన డబ్బులు:** కే సునీల్‌రెడ్డి రూ.7,50,000, యల్ విజయ ప్రదిఫ్‌రెడ్డి రూ.6,50,000, గ్లోబల్ సుబ్బారావు రూ.3,50,000, నెల్లూరు రవి రూ.5,50,000, బాల కృష్ణారెడ్డి రూ.5,00,000, పిఎస్‌ఆర్ సాయి రూ.1,50,000.

# ఇంటర్మీడియట్ బాలికల వసతి గృహాన్ని సందర్శించిన కదిరి పార్థసారధి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 3)**
కదిరి బాబురావు విద్యాసంస్థలు సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి వారి సొంత నిధులతో నిరహిస్తున్న బాలికల వసతి గృహాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారి వసతి, భోజన సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకొని పరీక్షల్లో రాణించి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు తిరుపతయ్య, ఉపాధ్యాయులు వెంకట రామయ్య, రవిబాబు, రవీంద్ర, నాగేశ్వరరావు, కొండయ్య, మాజీ ఎంపీటీసీ మునగాల నారాయణరెడ్డి, మూరం కాశిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించండి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్ - ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 436 అర్జీలు - కలెక్టర్ ఆనంద్





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 3)**
ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలపై ప్రజలు అందిస్తున్న అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, జడ్పీ సిఇవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డ్వామా పీడీ గంగాభవాని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకో వాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

**దప్పు కళాకారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి**
నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో సుమారు 500 దప్పుకళాకారుల కుటుంబాలు నివసిస్తున్నాయని, తమకు కొత్తూరు నుంచి ఆమంచర్లలోపు ఎక్కడ్కైనా దప్పుకళాకారుల కాలనీ ఏర్పాటు చేసి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని దప్పుకళాకారులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. చాలీచాలనీ సంపాదనతో తామంతా చాలా ఇబ్బందులు పడుచున్నామని, ఉండటానికి ఇళ్లు కూడా లేదని, మానవతా దృక్పథంతో దప్పు కళాకారుల కాలనీని ఏర్పాటు చేసి తమకు ఇంటి స్థలాలు ఇవ్వాలని వారు కలెక్టర్‌కు విన్నవించారు.

**అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి : బిజెపి**
గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన పేదల ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తిచేయాలని బీజేపీ నాయకులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. పిఎంఎవై-ఎన్‌టిఆర్ గృహాలను అసంపూర్తిగా వదిలేయడంతో అవి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిపోయాయని చెప్పారు. జిల్లాలో హౌసింగ్ అధికారుల నిర్లక్ష్యం వలన పనులు జరగడం లేదని, కోట్లల్లో హౌసింగ్ అక్రమాలు జరిగాయని, వెంటనే జిల్లాలో గృహనిర్మాణాలు పూర్తయ్యేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 436 అర్జీలు**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 436 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 169, పోలీసు శాఖకు 61, మున్సిపల్‌శాఖకు సంబంధించి 36, సర్వేకు 36, పంచాయతీరాజ్ శాఖకు 34, విద్యుత్ శాఖకు సంబంధించి 9 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఎండాకాలం వస్తోంది.. జర జాగ్రత్త బాసు











**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 3)**
ఎండాకాలం వస్తుంది, అధికారులు నగరంలోని ప్రజలకు సరిపడా నీరు ఇవ్వాలంటే నీటిని నిల్వ చేయాల్సిన అవసరం ఉంది. అయితే సోమవారం సాయంత్రం ఒంగోలులో అద్దంకి బస్టాండ్ మెప్మా కార్యాలయం వద్ద ఉన్న వాటర్ ట్యాంక్ వద్ద నుండి నీరు వృథాగా పోయింది. సుమారు గంటపాటు నీరు వృథా అయింది. రోడ్డు పై ఇలా జలపాతంలా నీరు వెళ్లడంపై అధికారుల తీరును స్థానికులు విమర్శిస్తున్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్



**(షణ్ముఖ వెలుగు, కొండపి, మార్చి 3)**
సోమవారం కొండపి సీఐ సోమశేఖర్ ఆధ్వర్యంలో ఎస్ఐ ప్రేమ్ కుమార్ వారి సిబ్బంది పెరదేపి, ముప్పరాజుపాలెం గ్రామాల మధ్య ఉన్న పొలాలలో పేకాట ఆడుతున్న 8 వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న రూ.16,170 నగదును స్వాధీన పరుచుకొని వారిని కోర్టులో హాజరు పరిచారు.

# ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న యువతి



**(షణ్ముఖ వెలుగు, కొండపి, మార్చి 3)**
కొండపి మండలం నేతివారిపాలెం గ్రామానికి చెందిన పల్లెపు జ్యోతి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఇటీవలే డిప్లమా కోసం పూర్తి చేసి ఇంటి దగ్గర కూలి పనులకు వెళ్తూ ఉంది జ్యోతి. అన్నయ్య కొరియర్ ఆఫీసులో గుమస్తాగా పని చేస్తూ మధ్యాహ్నం అన్నానికి ఇంటికి వెళ్లి చూసేసరికి ఉరికి వేలాడుతూ ఉంది. స్థానికులు వెంటనే 108 కి సమాచారం అందించగా హుటాహుటిన కొండేపి ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తండ్రి మాలకొండయ్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ ప్రేమ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అవినీతి ఫస్ట్..అభివృద్ధి నెక్స్ట్
# అసాంఘిక శక్తులకు అడ్డాగా హౌసింగ్




**ఇది హౌసింగ్ అధికారుల తీరు**
**ముఖ్యమంత్రి ఆదేశాలు పట్టని నెల్లూరు జిల్లా అధికారులు**
**కేంద్ర ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కానివ్వం**
**మిడతల రమేష్**
**అధికారుల నిర్వాకం మూలంగా**
**కూటమి సర్కారుకు చెడ్డపేరు**
**కంది కట్ల రాజేశ్వరి**
**హౌసింగ్ అధికారుల తీరుపై బిజెపి నేతలు నిరసన**



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 3)**


కేంద్ర ప్రభుత్వం నెల్లూరు జిల్లాకు కేటాయించిన పిఎంఏవై గృహాలు 80 వేలకు పైగా ఉన్నాయి. వాటి నిర్మాణాలలో 50 వేల గృహాలు అసంపూర్ణంగా ఉన్నాయి. తలుపులు, ద్వారం బందనాలు పెట్టకుండానే కొంతమంది అధికారులు ఫైనల్ బిల్లులు చేసి అవినీతికి పాల్పడ్డారు . కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవినీతిపై విజిలెన్స్ విచారణకు ఆదేశించిన భౌతిక విచారణ మాత్రమే చేసి 110 కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని విజిలెన్స్ నివేదిక సిద్ధం చేసింది . వాస్తవానికి గృహానికి వాడిన స్టీలు సిమెంట్ ఫౌండేషన్ జోలికి వెళ్లకుండా విచారణ జరిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసేందుకు కాంట్రాక్టర్లకు (పెద్ద మేస్త్రుల)కు ఎంత స్టీలు ఎంత సిమెంట్ ఇచ్చారు అనే నివేదిక సమర్పించమని జిల్లా అధికారులను కోరారు. పలు జిల్లాలలో అధికారులు నివేదికల సమర్పించి నిధులు విడుదలు చేయించుకున్నారు. నెల్లూరు జిల్లాలో మాత్రం ప్రభుత్వానికి నివేదికలు పంపకుండా ఏమీ పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తుండటంతో నెల్లూరు జిల్లాకు నిధులు విడుదల కావడం లేదు. ఈ నెలాఖరుకు పిఎంఏ వై కేంద్ర ప్రభుత్వ గ్రాంట్‌కు కాల పరిమితి ముగుస్తుంది. సంపూర్ణ నివేదికలు ఎండీ కార్యాలయం సమర్పిస్తే జిల్లాలో అవినీతి పూర్తిగా బయట పడుతుందని అధికారులు పేదల ఇళ్లను నిర్లక్ష్యం చేశారు. హౌసింగ్ కాలనీలలో అసాంఘిక శక్తులు మద్యం సేవించడం వ్యభిచారం గంజాయి లాంటి మత్తు పదార్థాలు సేవించడంకు నిలయాలుగా మారాయని బిజెపి నేతలు ధ్వజమెత్తరు. హౌసింగ్ అధికారులు అవినీతి కేంద్ర నిధుల దుర్వినియోగం పట్ల బీజేపీ నేతలు నిరసన తెలిపి, అనంతరం జిల్లా కలెక్టర్ కు హౌసింగ్ లో జరుగుతున్న అవకతవకలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పొట్లూరు శ్రీనివాసులు ప్రసాదు, రఘురామయ్య, పద్మ, సుజనా, నాగేంద్ర సింగ్, ఓజిలి సుధాకర్, నారాయణ యాదవ్, సుబ్బయ్య యాదవ్, కల్లు భాస్కర్, ముజీబ్ వెంకటేష్, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పగటి పూటే రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్

**వ్యవసాయ కనెక్షన్లకు, ఉచిత విద్యుత్‌కు రూ.12,400 కోట్ల వ్యయం**
**కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే రైతులకు 22,709 కనెక్షన్ల ఏర్పాటు**
**ఇప్పటి వరకు 69,975 వ్యవసాయ కనెక్షన్ల మంజూరు**
**ఇప్పటికే లక్ష పీఎం కుసుమ్ కనెక్షన్లు, కేంద్ర సహకారంతో త్వరలో 2 లక్షలు**
**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 3)**

రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా... అన్నదాతలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా వ్యవసాయ ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శాసనసభలో విద్యుత్ శాఖకు సంబంధించి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ఉగ్ర నరసింహారెడ్డి, బండారు సత్యానందరావులు అడిగిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి సోమవారం సభలో సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు, ఉచిత విద్యుత్‌కు ఏడాదికి రూ.12,400 కోట్లకు పైగా వ్యయం చేస్తుందని వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే 22,709 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని తెలిపిన మంత్రి గొట్టిపాటి... మొత్తం 69,975 కనెక్షన్లను మంజూరు చేశామని స్పష్టం చేశారు. ఒక్కో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం కూటమి ప్రభుత్వం రూ.2.60 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి ఈ సందర్భంగా వివరించారు. డిస్కంల్లో విద్యుత్ ఉపకరణాల ధరలు తేడా ఉండడంపై ఎమ్మెల్యే మాట్లాడిన విషయంపై మంత్రి గొట్టిపాటి స్పందించారు. వైసీపీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిందని మంత్రి విమర్శించారు. స్థంభాలు, ట్రాన్స్‌మిషన్ లైన్లను అత్యధిక ధరలకు కొనుగోలు చేయడంతో మూడు డిస్కంల పరిధిలోని ధరల్లో వ్యత్యాసం ఏర్పడిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉపకరణాల కొనుగోలు ధరల్లో మార్పులు లేకుండా



స్థిరీకరిస్తున్నట్లు స్పష్టం చేశారు.

**పగటి పూటే రైతులకు 9 గంటల నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా..** పీఎం కుసుమ్ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో... రైతులకు పగటి పూట పూర్తి స్థాయి విద్యుత్ సరఫరాలో కొన్ని ఆటంకాలు ఏర్పడిన విషయాన్ని మంత్రి గొట్టిపాటి సభలో ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో... ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల ప్రకారం పీఎం కుసుమ్ పథకం ద్వారా అతి త్వరలోనే రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ను నిరంతరాయంగా అందించే దిశగా అడుగులు వేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో సుమారు 4.50 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు అవసరం అని అంచనా వేసిన మంత్రి... ఇప్పటికే లక్ష పీఎం కుసుమ్ కనెక్షన్లకు మంజూరయ్యాయని తెలిపారు. మరో రెండు లక్షల కనెక్షన్లకు సంబంధించి కేంద్రం సానుకూలంగా స్పందించిందన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే టెండర్ల ప్రక్రియ మొదలు పెడుతున్నామని ఆయన తెలిపారు.

**అల్యూమినియం ట్రాన్స్ ఫార్మర్లతో దొంగతనాలకు అడ్డుకట్ట :** రైతులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలనూ పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. లో ఓల్టేజ్‌తో పాటు అధిక లోడ్ సమస్యలను పరిష్కరించేందుకు మూడు డిస్కంల పరిధిలో త్వరలోనే 70 సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా పల్నాడు, ప్రకాశం, బాపట్ల ప్రాంతాల్లో జరుగుతున్న ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలను నిలువరించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ట్రాన్స్‌ఫార్మర్లలో ఉండే రాగి వైరు కోసమే దొంగతనాలు జరుగుతున్నాయన్నారు. ఇకపై అల్యూమినియం ట్రాన్స్ ఫార్మర్లను వినియోగించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అదే విధంగా ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాల విషయంలో వెంటనే కేసులు నమోదయ్యేలా చూడాలని పోలీస్ సిబ్బందికి సూచించామని మంత్రి గొట్టిపాటి సభకు వివరించారు. రాబోయే వ్యవసాయ సీజన్ సమయానికి రైతులకు విద్యుత్ శాఖ పరంగా ఎటువంటి ఇబ్బంది లేకుండా పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు.

# భైరవకోనలో అరుదైన జంతువు కణితి మృతి







**(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 3)**

ప్రకాశం జిల్లా సి.ఏస్.పురం మండలం భైరవకోనలో అరుదైన జాతికి సంబంధించి కణితి మృతి చెందింది. అంబవరం సెక్షన్ పరిధిలో వున్న భైరవకోన క్షేత్రం లోని జలపాతంలో ప్రమాదవశాత్తు కొండపై నుండి జారి పడి కణితి మృతి చెందింది.. కణితి మృతిని కనుగొన్న అంబవరం సెక్షన్ సిబ్బంది వెంటనే అటవీ ఉన్నాతాది కారులకు తెలిపారు. వారి ఆదేశాలమేరకు కణితికి పంచానామా నిర్వహించి మండల పశు వైద్యధికారి షేక్.మునిర్ , సిబ్బంది రాజేష్, ఆదినారాయణచే పోస్ట మార్టెమ్ నిర్వహించి పంచనామాదారుల సమక్షలో ఖననం చేశారు. ఈ కార్యక్రమంలో అంబవరం ఎఫ్ఏస్‌వో ఏస్ ఏ అలీమ్, ఎఫ్‌బివో బ్రహ్మం, తుమ్మల ఉమా మహేశ్వరరెడ్డి, కనిగిరి అటవీ క్షేత్రాధికారి పాల్గొన్నారు.

# పీవీ సునీల్ కుమార్ సస్పెండ్‌ను వ్యతిరేకిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 3)**

ఆంధ్రప్రదేశ్‌లో సీనియర్ ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్ ప్రభుత్వం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా సస్పెండ్ చేయడం న్యాయం కాదని కనిగిరి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలల ఐక్యవేదిక నాయకులు శాంతి కుమారు , అధ్యక్షతన లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా సమన్వయకర్త దమ్ము కేశవులు మాట్లాడుతూ అణగారిన వర్గాల నుంచి సీనియర్ ఐపీఎస్ అధికారి అయిన పీవీ సునీల్ కుమార్‌ని ప్రభుత్వ సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా సస్పెండ్ చేయడం సరికాదని, వెంటనే పీవీ సునీల్ కుమార్‌ని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురారి వెంకటేశ్వర్లు, ఎస్సీ వర్గీకరణ నియోజకవర్గ అధ్యక్షులు కోటికల బాదుర్లు, ధర్మేంద్ర, దళిత హక్కుల పోరాట సమితి పందిటి మోహన్, ఏరువారిపల్లి సర్పంచ్ దమ్ము వెంకటయ్య, పలుకూరి భాస్కరు,దమ్ము వెంకటేష్, అనిల్, వెంకటేశ్వర్లు నాయబ్, జనమాల విశ్వనాథ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్స్, కాలేజీలలో వ్యాస రచన పోటీలు











**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 3)**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ మహిళా వారోత్సవాలలో భాగంగా వివిధ స్కూల్, కాలేజీలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మహిళల సాధికారత, హక్కులు, సమానత్వం'ప్రస్తుత సవాళ్ల వంటి కీలక అంశాలపై తమ అభిప్రాయా లను వ్యాస రచన పోటీల ద్వారా వ్యక్తీకరించారు. పోలీస్ అధికారులు విద్యార్థులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. సమాజంలో మహిళల పాత్ర, రక్షణ, హక్కుల గురించి అవగాహన కల్పించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. మహిళా చట్టాలు, ఫోక్సో ఆక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు, సైబర్ క్రైమ్స్‌పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు/చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కోసం హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేసి పోలీసులు సహాయం పొందాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181, పోలీస్ హెల్ప్ లైన్:100, 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930, పోలీస్ కంట్రోల్ రూమ్: 9121102266 తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# కల్లబొల్లి మాటలతో రైతులను రెచ్చగొట్టే పనిలో కాకాణి

## తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరు రాధాకృష్ణమ నాయుడు




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 3)

రైతుల వద్ద ప్రతి గింజా ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతోందని, దళారులు, మిల్లర్ల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నదాతలను కోరుతున్నామని తెలుగు రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరు రాధాకృష్ణమ నాయుడు అన్నారు. ఓపికగా వ్యవహరించి గిట్టుబాటు ధర పొందాలని సూచించారు. వెంకటాచలం మండలం కసుమూరులో రైతులతో మాట్లాడిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రావూరు రాధాకృష్ణమ నాయుడు మాట్లాడుతూ రైతుకు ఏ కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయ శాఖను మూతేసి ఇప్పుడు రాజకీయాలు చేయొద్దని వైసీపీ నేతలకు హితవు పలుకుతున్నామన్నారు. అధికారం కోల్పోయినా కాకాణి గోవర్ధన్ రెడ్డి నోట నిజాలు రావడం లేదన్నారు. నిన్న కసుమూరుకు వచ్చి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయక రైతుల కష్టాలు పడుతున్నారని కథలు చెప్పాడు . మేము ఈ రోజు వచ్చి ఆరా తీస్తే బీపీటీ ధాన్యానికి మంచి ధర వస్తుందని తామే బాగా ఆరబెట్టుకుంటున్నామని రైతులు చెప్పారు. ప్రతిపక్ష పాత్ర పోషించి రైతులకు మంచి చేస్తే సంతోషిస్తాం..కానీ గోవర్ధన్ రెడ్డి లేనిపోని మాటలు చెప్పి గందరగోళం సృష్టించడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. వెంకటాచలం మండలంలో ఇప్పటికీ పూర్తి స్థాయిలో వరికోతలు మొదలు కాలేదు..అక్కడక్కడా కోతలు జరుగుతున్నాయి. ఇప్పటికే చవటపాళెం సొసైటీ పరిధిలో 19 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వైసీపీ హయంలో పుట్టికి రూ.28 వేలు వచ్చిందని కాకాణి గొప్పలు చెబుతున్నాడు. అది జగన్మోహన్ రెడ్డి, అప్పటి ఎమ్మెల్యేగా కాకాణి గొప్పతనం కాదని వారు గుర్తుంచుకోవాలని డిమాండ్ చేశారు. ఉత్పత్తిని బట్టి, పొరుగు రాష్ట్రాల్లో వర్షాభావ పరిస్థితుల కారణంగా ఉత్పత్తి తగ్గడం, విదేశాలకు ఎగుమతులు జరగడం తదితర పరిస్థితులు కారణంగా అప్పట్లో మంచి ధర పలికిందన్నారు. మార్కెట్ లో ధరలు పెరగడం, తగ్గడం మీ ఘనత, మా ఘనత కాదని కాకాణి గోవర్ధన్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. కాకాణి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే 2021లో పుట్టి రూ.6 వేలు, రూ.7 వేలకు ధర పడిపోయింది. ఆ సమయంలో కనీస మద్దతు ధర రూ.18 వేలు ఉండగా, ఆరేడువేలకు కొని రైతులను దోచుకున్నారు. పుట్టికి 850 కిలోలు కొలవాల్సివుంటే 1100 కిలోలు కొలిచించి ఎవరి హయాంలో...జిల్లా చరిత్రలో తొలిసారిగా పుట్టికి అర్థం మార్చింది ఎవరు అన్నారు. మొన్నటి దాకా జగన్ రెడ్డి ప్రభుత్వంలోనే వానలు కురుస్తాయి..పంటలు పండుతాయని ప్రగల్భాలు పలికారు. ఈ రోజు నీళ్లు లేవా...రెండో పంటకు కూడా నీళ్లు అందుబాటులో ఉన్నాయి. వర్షాలు కురవడం, ప్రాజెక్టులు నిండటం ఎవరో ఒకరిపై ఆధారపడివుండదు..ప్రకృతి అది ప్రకృతిని కూడా ఓన్ చేసుకోవాలనుకోవడం వైసీపీ నేతల అవివేకమని ఎద్దేవా చేశారు. 2014-19 మధ్య కాలంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో రైతుల కోసం అనేక పథకాలు అమలు చేశారన్నారు. సూక్ష్మపోషకాల నుంచి హార్వెస్టర్ల వరకు రైతులకు అవసరమైన అన్ని రకాల ఉపకరణాలను సబ్సిడీపై ఉచితంగా, తక్కువ ధరకు అందించారన్నారు. 2019లో వైసీపీ అధికారంలోకి రాగానే అన్ని పథకాలను ఆపేసి వ్యవసాయ శాఖను మూసేశారు. వైసీపీ హయాంలో రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి ఆర్నెళ్లకు కూడా నగదు చెల్లించలేదన్నారు. ధరల స్థిరీకరణ నిధి పేరుతో హడావుడి చేసినా రైతులకు ఒరిగింది శూన్యమని పేర్కొన్నారు. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి అన్నారు..ఆ నిధిని ఐదేళ్లూ బెంగళూరు హల్లహంక ప్యాలెస్‌లో దాచిపెట్టినట్టున్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల వద్ద ధాన్యం కొలిచిన 48 గంటల్లోనే నగదు చెల్లింపులు జరిగిపోతున్నాయి. సివిల్ సప్లయీస్ కార్పొరేషన్‌ను తాకట్టు పెట్టి రూ.38 వేల కోట్లు రుణం తీసుకున్న ఘనత వైసీపీ సర్కారుది అని పేర్కొన్నారు. రైతులకు అండగా నిలిచే విషయంలో తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. వైసీపీ నేతలు నిద్రలేవకముందే మా రైతు విభాగం నాయకులు జిల్లా కలెక్టర్‌తో పాటు అధికారులను కలిశామన్నారు. వరికోతలు ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ముందుగానే అప్రమత్తమై రైతుల కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని కోరాం..వారు సానుకూలంగా స్పందించి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ప్రక్రియ చేపట్టారు. ఎరువుల కొరత పేరుతో మొదట గందరోగళం సృష్టించేందుకు కూడా వైసీపీ నాయకులు ప్రయత్నించారు. మేం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించి రైతులకు యూరియాను అందుబాటులో ఉంచామని వివరించారు. గతంలోనూ విరుగుళ్ల కారణంగా రైతులకు సమస్య తలెత్తితే వ్యవసాయ శాఖ మంత్రిగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పందించి ప్రభుత్వంతో బోనస్ ఇప్పించారు. అధికారం ఉన్నా, లేకున్నా రైతులకు అండగా నిలవడంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎప్పుడూ ముందుంటారన్నారు. రైతులు కొంచెం ఓపికగా వ్యవహరించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి కనీస మద్దతు ధర పొందాలని కోరుతున్నామని తెలిపారు. హడావుడిగా కోతలు కోసి నెమ్ము పేరుతో ధరను కోల్పోవద్దని సూచిస్తున్నాం.. దళారులు, మిల్లర్ల మాట నమ్మి మోసపోవద్దు, ఏ ఇబ్బంది వచ్చినా తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటుంది...రైతుల సమస్యలను అసెంబ్లీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసేందుకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు.

# సాయం చేస్తామని నమ్మించి 6.20 ఎకరాల భూమి స్వాహా

## గిరిజనులకు సర్వేపల్లి వైసీపీ నేతల నమ్మకద్రోహం
## వెంకటాచలం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించి గోడు వెళ్లబోసుకున్న బాధిత గిరిజన రైతులు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 3)

పెద్ద మనుషుల ముసుగులో పెద్ద రెడ్ల చేతివాటం ప్రదర్శించారు. సాయం చేస్తామని నమ్మించి 6.20 ఎకరాల భూమి స్వాహా చేశారు. ఎకరా రూ.33 లక్షలకు ఫ్యాక్టరీలకు పెద్దరెడ్లు అమ్మేసుకున్నారని భూములైనా ఇప్పించాలని లేదంటే పరిహారం చెల్లించాలంటూ గిరిజన రైతులు వెంకటాచలం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించి బాధిత గిరిజన రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. సర్వేపల్లి పంచాయతీ పరిధిలోని లింగంగుంట గిరిజన కాలనీకి చెందిన ఏడుగురికి గతంలో ప్రభుత్వం 6.20 ఎకరాలను పంపిణీ చేసింది. అప్పటి నుంచి మెట్ట పైర్లు వేసుకుంటూ గిరిజనులం సాగుచేసుకుంటూ వచ్చామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆ పార్టీ నేతలు ఆరుగుంట ప్రభాకర్ రెడ్డి తదితరులు కుట్రలకు పాల్పడ్డారన్నారు. అమాయకులైన మమ్మల్ని మోసం చేసి ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను లాక్కున్నారు..కాగితాలపై వేలిముద్రలు వేయించుకున్నారన్నారు. ప్రభాకర్ రెడ్డి, కోదండరామిరెడ్డి వంటి పెద్దమనుషులు చెప్పడంతో నమ్మకుండా ఉండలేకపోయామని పేర్కొన్నారు. సాయం చేస్తారని నమ్మి ఒరిజినల్ పట్టాలు ఇస్తే నిండా ముంచేశారన్నారు. ఎకరాకు రూ.10 లక్షలు డబ్బులు ఇప్పిస్తామని కల్లబొల్లి మాటలతో గిరిజనులైన మమ్మల్ని మోసం చేశారన్నారు. గిరిజనుల వద్ద నుంచి లాక్కున్న 6.20 ఎకరాల భూమిని ఎకరా రూ.33 లక్షల అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు ఇప్పుడు ఆ భూముల్లో ఫ్యాక్టరీలు కట్టేశారన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక మాకు జరిగిన అన్యాయంపై కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేశామన్నారు. మోసపోయిన గిరిజనులకు భూములు తిరిగి ఇప్పించాలని, లేదంటే పరిహారమైనా చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గిరిజనులను మోసం చేసిన వైసీపీ నాయకులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

**న్యాయం జరిగే వరకు అండగా నిలుస్తాం**

**టీడీపీ నేత చెన్నకృష్ణయ్య :** సర్వేపల్లిలో గిరిజనులను పెద్దమనుషుల ముసుగులో వైసీపీ పెద్దరెడ్లు నిండా ముంచేశారు..వారి భూములను లాక్కుని ఫ్యాక్టరీలకు అమ్మేసుకున్నారు. సమాజంలో అత్యంత నిరక్షరాస్యులు, అమాయకులైన గిరిజనులకు అన్యాయం జరిగితే మా నాయకుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించరన్నారు. వైసీపీ నేతల చేతిలో మోసపోయిన గిరిజనులకు న్యాయం జరిగేంత వరకూ అండగా నిలుస్తామని తెలిపారు.

# పబ్లిక్ టాయిలెట్స్ లేక మెయిన్ రోడ్‌లో ప్రజలు అవస్థలు

## జనసేన నాయకులు గునుకుల కిషోర్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 3)

అలసత్వానికి అలవాటు పడిపోయిన కొందరు అధికారులు అవినీతిని అరికట్టడంలో ఆదమరుస్తూ అమాయకులను ఇంకా ఇబ్బంది పెడుతున్నారని జనసేన నాయకులు గునుకుల కిషోర్ విమర్శించారు. పబ్లిక్ టాయిలెట్స్ లేక మెయిన్ రోడ్‌లో తిరిగే ప్రజలు,చుట్టూ ఉన్న దుకాణాదారులు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. వైసీపీ ప్రభుత్వం కూల్చివేసిన గాంధీ బొమ్మ,లీలా మహల్ సెంటర్లలో పబ్లిక్ టాయిలెట్స్‌ను పునర్ నిర్మించాలని కోరారు. కొత్తగా నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించడి అంటూ కమిషనరేట్లో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 ఎలక్షన్‌లప్పుడు నెల్లూరు రూరల్ వడ్డి పాలెం మెయిన్ రోడ్ వద్ద తన స్థలం లో షాపుల నిర్మించి అడ్డుగా ఉన్న కాలువ కట్టపై ర్యాంప్ నిర్మానాన్ని వ్యతిరేకించిన స్థానికులు కొందరు వాటికి అడ్డంగా అక్కడే ఆర్ అండ్ బి హద్దుని,ఇరిగేషన్ హద్దుని దాటి రోడ్డు మీద షాపులు కట్టారు... దానికి కనీసం కరెంట్ సప్లై చేసేందుకు కూడా అధికారులు వ్యతిరేకించారు. ఆర్ అండ్ బి, ఎమ్మార్వో , టౌన్ ప్లానింగ్, కమిషనరేట్ నుంచి సంబంధిత అక్రమ కట్టడాన్ని తొలగించాల్సిందిగా నోటీసులు ఇచ్చినప్పటికీ స్థానికంగా కొందరు దానిని అడ్డుకుంటూనే ఉన్నారు. ఏళ్ల తరబడి కొందరు పేదలు ఆ కట్టపై నిర్వహిస్తున్న విషయం ప్రస్తుతానికి మనమేం చేయకపోయినప్పటికీ నూతనంగా ఏర్పాటు చేసిన ఈష అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాల్సిందిగా కమిషనర్‌ని అభ్యర్థించారు. రెండుసార్లు టౌన్ ప్లానింగ్ వాళ్ళు అక్రమ కట్టడాలని తీసి వేసేందుకు ప్రయత్నించినా స్థానికంగా ఇబ్బంది పెడుతున్న వారిని పోలీసు సెక్యూరిటీతో అక్రమ కట్టడాలను తీయించి స్థానికంగా ఉన్న దుకాణదారులకు అండగా నిలబడవలసిందిగా కోరారు. గతంలో గాంధీ బొమ్మ సెంటర్, లీలా మహల్ సెంటర్ వద్ద పాదచారులకు చుట్టూ ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ వారికి ఇప్పుడు కాలకృత్యాలు తీర్చుకునేందుకు ఉండేది. కూల్చటమే పరమావదిగా సాగిన వైసిపి ప్రభుత్వం..గాంధీ బొమ్మ దగ్గర ఉన్న సులబ్ కాంప్లెక్స్ కూల్చివేసి ఖాళీ ప్రదేశాన్ని అలాగే ఉంచారు. అదే విధంగా లీలా మహల్ దగ్గర ఉన్న మరుగు దొడ్లనూ నిర్మూలించారు. గతంతో పోలిస్తే జనాభా పెరిగి పట్టణ అభివృద్ధి పడింది. మరిన్ని ఇటువంటి సౌకర్యాలు ఏర్పరచవలసి ఉండగా ఉన్న వాటిని తీసివేయడం కరెక్ట్ కాదన్నారు. ఆస్థానంలోనే మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టవలసిందిగా అర్జీ ఇచ్చారు.





